నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ సోమవారం 30-11-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :27 సంచిక:103 పేజీలు: 4 వెల: రూ.1/-

గ్రేటర్ ఎన్నికల్లో ముగిసిన ప్రచారం

సాయంత్రం 6కల్లా చాపచుట్టేసిన పార్టీలు
ఎక్కడిక్కడే బందయిన మైకులు
ఇంటింటి ప్రచారంపై పార్టీ నేతల దృష్టి
మూతపడ్డ మద్యం షాపుల..బార్లు

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరపాలక సంస్థకు మంగళవారం జరిగే ఎన్నికలకు సంబంధించి ఆదివారం సాయంత్రం ప్రచారం ముగిసింది.ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఆరుగంటలకల్లా ప్రచారం ముగించారు. గతంలో ఎప్పుడూ లేనంతగా తక్కువ సమయం ఇచ్చినా ఆయా పార్టీలో దూకుడుగా ప్రచారం నిర్వహించాయి. గ్రేటర్ పరిధిలోని 150 డివిజన్లలో ఆయా పార్టీ అభ్యర్థుల మైకులన్నీ సాయంత్రం 6 గంటల తర్వాత మూగబోయాయి. ఈ ఎన్నికల్లో విజయం కోసం పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. మరోసారి గ్రేటర్ పీఠం నిలబెట్టుకోవాలని అధికార తెరాస భావిస్తుండగా, ఎలాగైనా బల్దియాపై కాషాయ జెండా ఎగురవేయాలని భాజపా కృతనిశ్చయంతో ఉంది. జీహెచ్ఎంసీ పరిధిలో పూర్వవైభవం సాధించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. పాతబస్తీలో పట్టు నిలుపుకోవాలని, అవకాశం వస్తే గతంలోలాగా మేయర్ పీఠం దక్కించుకోవాలని ఎంఐఎం వ్యూహం పన్నుతోంది. డిసెంబరు 1న గ్రేటర్ ఎన్నికల పోలింగ్ జరగనుండగా.. 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ప్రజలు ఎవరివైపు మొగ్గుచూపను న్నారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఎన్నికలకు నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. బ్యాటెల్ పత్రాల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ప్రచారం కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులు, పార్టీల నేతలు, కార్యకర్తలు గడువు సమయంలోపే జీహెచ్ఎంసీ పరిధిని వదిలి వెళ్లాలని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. గ్రేటర్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ రోజు డిసెంబరు 1 సాయంత్రం 6 వరకు మద్యం అమ్మకాలపై నిషేధం విధించారు. చివరి రోజు కావడంతో ప్రచారంలో ఆయా పార్టీలు జోరు పెంచాయి. ఆదివారం హోమంత్రి అమిత్ షా ప్రచారం చేశారు. సాయంత్రం వరకు సమయం ఉండడంతో నగరంలో వివిధ డివిజన్లలో పార్టీలు ప్రచారన్ని ముమ్మరం చేశాయి. గతంతో పోలిస్తే నోటిఫికేషన్ నుంచి పోలింగ్ వరకు 15 రోజుల సమయం మాత్రమే ఉంది. దీంతో అభ్యర్థుల కంటే ఎక్కువగా పార్టీల తరఫున ప్రదాన ప్రచారకులు ప్రచారం నిర్వహించారు. బిజెపి నుంచి అత్యధికంగా నేతలు వచ్చి వెళ్లారు. కేంద్రమంత్రులు గ్రేటర్ ప్రచారంలో బాగా పాల్గొన్నారు. ఈ క్రమంలో మాటల తూటాలు పేలాయి. టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, టీడీపీ,ఎంఐఎంలు ఎన్నికల బరిలో అభ్యర్థులు నిలిపాయి. పట్టు నిలుపుకునే దిశగా టిఆర్ఎస్, పట్టుకోసం బిజెపి వ్యూహం పన్నడంతో ఈ రెండు పార్టీల మధ్యనే బాగా ప్రచారం సాగింది. ఇరు పార్టీల మధ్య నువ్వానేనా అన్నరీతిలో ప్రచారం సాగింది. సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టే అవకాశాలు ఉన్నాయి. అక్కడక్కడా డబ్బులు పంచుతున్న ఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. బ్యాలెట్ పత్రంలో తమ పార్టీ గుర్తు ఎక్కడుందో చూపే కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. ఇదిలావుంటే ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించని రాజకీయపార్టీల నాయకులు, అభ్యర్థుల, ప్రచార నిర్వాహకులపై చర్యలు తప్పవని ఎన్నికల కమిషన్ కార్యదర్శి ఎం. అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీహెచ్ఎంసి యాక్ట్, 1955 ప్రకారం రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లేదా జరిమానా, లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంద న్నారు. ఇదిలావుంటే అమిత్‌షా పర్యటనతో ఎన్నికల్లో ఫుల్‌జోష్ వచ్చిందని , గ్రేటర్ ఎన్నికల్లో విజయం సాధిస్తామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కనిపించిన ఉత్సాహం.. ఏ ఎన్నికల్లో కనిపించలేదని అన్నారు. జాతీయ నాయకులు ఎందుకొచ్చారని టీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారని వారి ఆటలు సాగవన్నారు. మాది కుటుంబ పార్టీ కాదు... ప్రజాస్వామ్య పార్టీ అని తెలిపారు.

గ్రేటర్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

18వేల 202 బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు
బ్యాలెట్ పత్రాల ద్వారా పోలింగ్
పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట నిఘా, భద్రత
వివరాలు వెల్లడించిన కమిషనర్ పార్థసారథి

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరుగనున్నాయి,. ఈ మేరకు ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. ఎన్నికల కోసం 18వేల 202 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి తెలిపారు. కొవిడ్-19కు సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. మొత్తం 9,101 పోలింగ్ బూత్‌లు, 74 లక్షల మందికి పైగా ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ఆదివారం సాయంత్రం 6 గంటలతో జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారం ముగిసింది. మంగళవారం జీహెచ్ఎంసీ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పార్థసారథి మీడియాతో మాట్లాడారు.

'అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ పటిష్టనిఘా ఏర్పాటు చేశాం. పోలింగ్ పర్యవేక్షణకు 661 మంది జోనల్ అధికారులు ఉంటారు. మొత్తం 28,683 బ్యాలెట్ బాక్సులు వాడుతున్నాం. మొత్తం 81,88,686 బ్యాలెట్ పత్రాలు ముద్రించాం. ఎన్నికల నియమావళి అమలుకు 19 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. పోలింగ్ విధుల్లో 45వేల మంది సిబ్బందిని కేటాయించామని వివరించారు. ప్రతి సర్కిల్‌కు ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్ ఉంటారు. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలి. శానిటైజర్ వాడాలి. సామాజిక దూరం పాటించాలని కమిషనర్ కోరారు. ఇప్పటి వరకు 92.04 శాతం పోలింగ్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందన్నారు. మైలార్‌దేవ్‌పల్లిలో అత్యధికంగా ఓటర్లు ఉన్నారు. రామచంద్రాపురం డివిజన్‌లో అత్యల్పంగా ఓటర్లు ఉన్నారు. పోస్టల్ బ్యాలెట్ల కోసం 2వేల 629 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా జంగమ్మెట్ డివిజన్‌లో 20 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఐదు డివిజన్లలో కేవలం ముగ్గురు అభ్యర్థులు మాత్రమే బరిలో నిలిచారని' కమిషనర్ పేర్కొన్నారు. డిసెంబర్ 4న జీహెచ్ఎంసీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ప్రధాన పార్టీలు టీఆర్ఎస్-150, బీజేపీ-149, కాంగ్రెస్-146, టీడీపీ 106, ఎంఐఎం-51 డివిజన్లలో పోటీ చేస్తున్నాయి.

హైదరాబాద్‌కు ఏం చేశారో ఎందుకు చెప్పలేదు?

ఇది నగర పాలక ఎన్నికలని మరచి విమర్శలు చేస్తారా
మైదరాబాద్ అభివృద్ధికి టిఆర్ఎస్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది
మోనో రైలును కూడా తీసుకుని వచ్చే ఆలోచన ఉంది
మీడియా సమావేశంలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): హైదరాబాద్‌కు ఏం చేశారో బిజెపి కేంద్ర నాయకులు ఎందుకు చెప్పడం లేదని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ కుమార్ ప్రశ్నించారు. కేవలం మతం పేరుతో ఓట్లు దండుకునేందుకు బిజెపి నేతలు ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. దీనిని ప్రజలు హర్షించరని వారికి బుద్ధి చెపపడం ఖాయమని అన్నారు. ఇకపోతే గ్రేటర్‌లో జరుగుతున్నవి స్థానిక ఎన్నికలనే సోయి మరచి బీజేపీ, కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని వినోద్ కుమార్ అన్నారు. ప్రజలకు ఏం చేస్తారో చెప్పలేని స్థితిలో బీజేపీ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. కేవలం ఒక్క మతం వారినే ఓట్లు అడుగు తున్నట్లుగా బీజేపీ నేతలు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌కు ఏం చేశారనే విషయంలో కేంద్ర మంత్రులు ఒక్క ముక్కకూడా మాట్లాడలేదని చెప్పారు. ఇవి స్థానిక సంస్థల ఎన్నికలని గుర్తుచేశారు. ఆయన ఆదివారం ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డితో కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ మినీ ఇండియా అని, ఈ కాస్మోపాలిటన్ సిటీలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఉన్నారని చెప్పారు.

గ్రేటర్‌లో ఏం చేయబోత్తున్నామనే విషయాలను మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. హైదరాబాద్‌లో టీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏం చేసిందో, భవిష్యత్‌లో ఏం చేయనుందో ప్రజలకు వివరించామన్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు రోడ్ల విస్తరణ, ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, లింకురోడ్లు నిర్మించామని, నగరంలో పార్కులను కూడా అభివృద్ధిచేశామన్నారు. నాలాల నిర్వహణ కోసం ఒక సంస్థను ఏర్పాటు చేస్తామని, నాలాలను ఎలా తీర్చిదిద్దాలో కూడా మంత్రి కేటీఆర్ చెప్పారన్నారు. వరదల ముంపు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టబోతున్నామని వెల్లడించారు. మెట్రో రైలును ఎయిర్‌పోర్టు వరకు విస్తరిస్తామని చెప్పారు. కాలనీల నుంచి మోనో రైలును కూడా తీసుకొచ్చే ఆలోచన ఉందన్నారు. జీహెచ్ఎంసీలో 20 వేల లీటర్లవరకు మంచినీటిని ఉచితంగా ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తుచేశారు. కృష్ణా, గోదావరి నీళ్లను అనుసంధానం చేసి హైదరాబాద్‌లో 24 గంటలు నీటి

సరఫరా చేస్తామన్నారు. 2050 వరకు మంచినీటి సమస్య రాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

దేశంలో ఎక్కడాలేని విధంగా పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులకు అవకాశాలు కల్పించామని చెప్పారు. అందుకే అంతర్జాతీయ పెట్టుబడులు, యువతకు ఉద్యోగాలు వస్తున్నాయని వెల్లడించారు. మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో విదేశీ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయని, మరికొన్ని కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి క్యూ కడుతున్నాయి. హైదరాబాద్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతామని సీఎం కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. దేశంలోనే హైదరాబాద్‌ను మెరుగైన నగరమని కేంద్ర ప్రభుత్వ సంస్థలే చెబుతున్నాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో హైదరాబాద్ ముందుందని చెప్పారు. దేశంలోని ప్రధాన నగరాలకు ప్రత్యేక నిధులిచ్చి అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ ప్రధానిని కోరారని చెప్పారు. అయితే కేంద్రం ఎలాంటి సాయం చేయడం లేదని. అయినా అంతా తామే చేశామన్న రీతిలో ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు.

చరిత్రలో నేటినిజం



కం॥ మందునిహాదయము సహితము
స్పందించంగబుళితి సభ్యతమలన్
సుందరముగ పినిచి - జనుల
వందనములందు కొనెను "వాణీ జయరాం"!!

(అక్టోబర్ 30 వాణీ జయరాం జననం..)

-రాధశ్రీ

సెల్: 9494481210

అఫ్ఘాన్‌లో తాలిబన్ల రక్తపాతం
కారుబాంబు పేలుడులో 26మంది మృతి

కాబూల్,నవంబర్29(ఆర్ఎన్ఎ): అఫ్గానిస్తాన్‌లో మరోసారి తాలిబన్లు తీవ్ర రక్తపాతం సృష్టించారు. ఆదివారం ఆత్మాహుతి కారు బాంబు పేల్చారు. ఈ పేలుడు స్థానిక ఆర్మీ బేస్ ప్రాంతంలో జరగడంతో సుమారు 26 మంది ప్రాణాలు కోల్పోయినట్ల తెలుస్తోంది. ఘాజీ నగర శివారు ప్రాంతంలో ఉన్న తూర్పు ప్రావిన్స్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. 'ఈ దాడిలో ఇప్పటివరకు 26 మృతదేహాలను గుర్తించాము. మరో 17మంది తీవ్రంగా గాయపడ్డారు. వారంతా ప్రభుత్వ భద్రత సిబ్బంది' అని స్థానిక ఘాజీ ఆస్పత్రి డైరెక్టర్ బాజ్ మహ్మద్ హేమత్ తెలిపారు. ఇక ఈ ప్రాంతాల్లో తరచూ తాలిబన్లు, ప్రభుత్వ బలగాల మధ్య దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ దాడిలో మృతులకు సంబంధించిన సంఖ్యను ఘాజీ ప్రావిన్స్ కౌన్సిల్ సభ్యుడు నాసిర్ అహ్మాద్ వెల్లడించారు. అంతర్గత వ్యవహారాల శాఖ ప్రతినిధి తారిక్ అరియన్ వాహనాన్ని పేలుడు పదార్థాలతో పేల్చివేశారు. బామియన్‌లో రెండు బాంబు పేలుళ్ల ఘటనలు మరవక ముందే ఆదివారం ఘాజీలో ఆత్మాహుతి కారు బాంబు దాడి జరిగింది. ఖతార్ రాజధాని దోహాలో గత సెప్టెంబర్ 12న జరిగిన శాంతి చర్చల అనంతరం అఎ÷-గానిస్తాన్‌లో జరిగిన అతి పెద్ద బాంబు పేలుడు దాడి ఇదే.

బండివి మతిస్థిమితం లేని మాటలు: పొన్నం

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నేత పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. గ్రేటర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి అభ్యర్థులు దొరక్క కాంగ్రెస్ నేతలను చేర్చుకొని టికెట్లు ఇచ్చారని విమర్శించారు. కులం, మతం పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. హైదరాబాద్‌లో అల్లర్లకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు జాతీయ నేతలు అవసరమా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో వరదలు వచ్చినప్పుడు అమిత్‌షా ఎక్కడున్నారు? అమిత్ షా ఏ మొహం పెట్టుకొని హైదరాబాద్ వచ్చారని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీలేదని అన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల విషయంలో టీఆర్ఎస్ మోసం చేసిందని చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందని వెల్లడించారు. హైదరాబాద్ ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు. టీఆర్ఎస్ డబ్బులు వెదజల్లి గెలవాలని చూస్తోందని ఆరోపించారు.

మూడ్రోజుల్లోనే అసెంబ్లీ ముగిస్తే ఎలా?: దేవినేని

అమరావతి,నవంబర్29(ఆర్ఎన్ఎ): ఎపి అసెంబ్లీని మూడు రోజుల్లోనే ఎందుకు ముగిస్తున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు దేవినేని ఉమ ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. బిల్లులను అమోదింపజేసుకుని పారిపోవాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. అసెంబ్లీ కనీసం 10 రోజులు నిర్వహించాలన్నారు. వరదలు, తదితరసమస్యలపై చర్చించాలన్నారు.అలాగే సమావేశాలకు మీడియాను అనుమతించాలని డిమాండ్ చేశారు. ప్రజలు వైసీపీ పాలనతో విసిగిపోయారని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ పూర్తిగా విఫలమైదందని ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు.

రైతులను పట్టించుకోక పోవడం దారుణం: అయ్యన్న

విశాఖపట్టణం,నవంబర్29(ఆర్ఎన్ఎ): వరదలతో నష్టపోయిన రైతులను పట్టించుకోకపోవడం దారుణం అని టీడీపీ సీనియర్ నేత అయ్యన్న పాత్రుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో వేలాది రైతు కుటుంబాలు కష్టాల్లో ఉంటే కనీసం మంత్రులు, ఎమ్మెల్యేలు పరామర్శించలేదని విమర్శించారు. ఎకరాకు నష్టపరిహారం రూ.6,500 ఇస్తామనడం వ్యవసాయ రంగంపై సీఎం జగన్ అవగాహన లేమికి నిదర్శనం అని చెప్పారు. పంట బీమా, ప్రీమియంపై ప్రభుత్వం రైతులకు వివరణ ఇవ్వాలని అయ్యన్న కోరారు.

ఉసిరి ధరలకు రెక్కలు
కొమ్ము,కాయల ధరలను పెంచేసిన వ్యాపారులు

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): కరోనా భయం వెన్నాడుతున్న ప్రతాలు ఆచరించేందుకు ప్రజలు వెనకాడడం లేదు. కార్తీక పౌర్ణమి కావడంతో దీపోత్సవాలకు ప్రధాన్యం పెరిగింది. అయితే ఉసిరి కాయలకు, ఉసిరి కొమ్మలకు డిమాండ్ పెరిగింది. ఒక్కో కొమ్మ కనీసం 50రూపాయలకు అమ్మారు. ఉసిరి కాయ కనీసం 5 నుంచి పది రూపాయాలకు అమ్మారు. మహిళలు ఉదయాన్నే ఆలయాలకు చేరుకుని దీపాలు వెలిగించడం ఆచారం. ఇల్లు శుభ్రం చేయడం, చక్కగా ముగ్గులు పెట్టడం, తలస్నానం చేయడం, దేవుడికి దండం పెట్టుకుని దీపం వెలిగించడం.. ఇవన్నీ మనం ఆచరించే పద్ధతులే. కార్తీకమాసం సందర్భంగా తరచి చూస్తే వీటన్నిటిలో విశిష్టతలున్నాయి. అంతరార్థం గ్రహిస్తే సిరిసంపదలకూ, అనుబంధాలకూ బాటలు పరిచే అంశాలున్నాయి. కార్తాక పౌర్ణమిరోజు ఉసిరికాయతో తలంటి స్నానం చేయడం ఆనవాయితీ.ఉసిరి కొమ్మకు పూజలు చేయడం కూడా ఆచారం. దీంతో వీటి ధరలు విపరీతంగా పెరిగాయి. దీపాన్ని

వెలిగించడానికి ఒత్తులు వెలగించి అరటి బోదెల్లో నదుల్లో వదిలారు. దీపారాధనలో ఉత్తమం నేతితో దీపం పెట్టడం కుదరనప్పుడు ఏ నూనె వాడినా ఓ నేతి చుక్క వేస్తే మంచిది.

నేడు కార్తీక పౌర్ణమి పుణ్యతిథి

జ్ఞానానికి ప్రతీకగా దీపాల వెలగింపు
కార్తీక దీపాలకు అందుకే ప్రత్యేకత

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కార్తీకం. ఈ నెలలో చంద్రుని వెన్నెలకాంతులు పౌర్ణమి రోజున నిండుగా భూమిపైకి ప్రసరిస్తాయి. స్వచ్ఛమైన పాలనురుగు లాంటి వెన్నెలను మనం పౌర్ణమి రోజున వీక్షించగలం. క్షీరసాగర మథన సమయంలో వెలువడిన హాలాహలాన్ని పరమేశ్వరుడు సేవించి తన గొంతులో వుంచుకున్నాడు. అయితే ఆ విష ప్రభావానికి శివుడు అస్వస్థతకు గురయ్యాడు. అగ్ని స్వభావం గలిగిన ఆ విషం నుంచి మహేశ్వరుడిని కాపాడమని అమ్మవారు అగ్నిదేవున్ని ప్రార్థించింది. అనేక సపర్యల అనంతరం శివుడు కోలుకున్నాడు. అగ్నిస్వభావం వున్న కృతికానక్షత్రానికి పార్వతీదేవి కృతజ్ఞతగా కార్తీక పౌర్ణమి నాడు జ్వాలాతోరణం ఏర్పాటుచేసింది. అందుకనే ఈ పౌర్ణమిని అత్యంత విశిష్టమైనదిగా పేర్కొంటారు. ఈ రోజున మహిళలు పగలంతా ఉపవాస దీక్షలో వుండి రాత్రి దీపారాధన చేయాలి. ఇంటి ముందు వాకిట్లలో, పుణ్యతీర్థాల్లో, దేవాలయప్రాంగణాల్లో , నదీతీరాల్లో, పుష్కరిణుల్లో దీపాలను వెలిగిస్తారు.ఇదో అద్భుతఘట్టం. కార్తీక మాసం ఆధ్యాత్మికపరంగా

విశిష్టమైన నెల. ఈ మాసంలో అత్యంత పవిత్రమైనది కార్తీకపౌర్ణమి కావడంతో భగవంతుని కృపకు ఎంతో ఉపకరిస్తుంది. జ్ఞానానికి చిహ్నం దీపం. సర్వసంపదలు జ్ఞానంవల్ల లభిస్తాయి. ఈ మాసంలో దీపదానం ప్రాశస్త్యం చాలా ఉంటుంది. ఈ మాసంలో కార్తీక సోమవారం, పౌర్ణమి రావడంతో అత్యంత ప్రీతిపాత్రం అన్న సమ్మకం ఉంది. ఆసాంతం దీపారాధన చేసి చివరిరోజున వెలుగుతున్న వెండి ప్రమిదను దానంచేస్తే- అనంతపుణ్యఫలం, సకల ఐశ్వర్యాలు కలుగుతాయంటారు. జ్ఞానం సకల సంపదలకు నెలవు కాబట్టి, ఆ జ్ఞానాన్ని పదుగురికీ పంచి ప్రకాశవంతమైన జీవనవిధానాన్ని సమాజంలో నెలకొల్పాలన్న సందేశం ఇందులో ఉంది.ఈ రోజున తమ శక్తికొలది దానాలు చేస్తే ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. మార్కండేయ పురాణగ్రంథం దానం చేస్తే మంచిదని ధర్మగ్రంథాలు పేర్కొంటున్నాయి. సంవత్సరంలో ప్రతి మాసానికీ ఒక్కొక్క విశిష్టత ఉంటుంది. అన్ని మాసాల్లోనూ కార్తికమాసానిది ఓ విశిష్టశైలి. ఇది హరిహరులకు ప్రీతికరమైన మాసమంటారు. హరి స్థితికారకుడైతే, హరుడు శుభంకరుడు. వీరిద్దరి ఆరాధన అంటే- మనం చరించే 'స్థితిగతి' సవ్యంగానూ, ఆచరించే ప్రతీ కర్మ శుభాలనిచ్చేదిగానూ ఉండాలన్న ఆశయసిద్ధికై అంతర్ముఖయానం గావించుకోవాలన్న దానికి ప్రతీక ఈ మాసమని చెబుతారు. కార్తికస్నానం, దీపం, వ్రతం, పౌర్ణమి, సమారాధన, ఉపవాసాలు, జాగరణలు భక్తితత్వాన్ని పెంచేవిధంగా ఉంటాయి. కార్తిక సోమవారాలు మరింత ప్రత్యేకం. మాసంలో ప్రాతఃకాలపు స్నానాలకు ఎంతో ప్రాముఖ్యమిస్తారు. ప్రాతఃకాలంలో చేసే స్నానం రుషిస్నానం, ఉత్తమమైంది. ఈ మాసం ప్రవేశించేనాటికి వర్షరుతువు సమాప్తమవుతుంది. వర్షజలధారలు సమస్తమూలికల సారాన్ని, భూపొరల్లోని ధాతువుల సారాన్ని కలగలుపుకొని నదుల్లోకి అంతర్వాహినిగా వచ్చిచేరతాయి. షధజలంలా జలప్రవాహాలు పరిఢవిల్లుతాయి. ప్రవాహవేగానికి ఎదురుగా నిలబడి స్నానమాచరిస్తే- జలప్రవాహాల్లో ఔషధీయగుణాలు, విద్యుత్ తరంగాలు దేహానికి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. స్నానానంతరం రావిచెట్టు, తులసి, ఉసిరిక చెట్ల వద్ద దీపారాధన, దైవారాధన చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ వృక్షసంపద ఆరోగ్య భాగ్యాన్ని కలుగజేస్తుంది. మానవాతావరం దృష్ట్యా ఏక భుక్తమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష. కార్తిక పౌర్ణమిరోజున శ్రీమహావిష్ణువును షోడశోపచారాలతో పూజిస్తే యశస్సును, సామ్రాజ్యవైభవాలను పొందుతారని పురాణ ప్రశస్తి. కార్తిక సమారాధన ఐకమత్యానికి నిదర్శనం. ఇది చాతుర్మాస్యం. కార్తిక శుద్ధ ఏకాదశితో చాతుర్మాస్య వ్రతం పరిసమాప్తమవుతుంది.

కెసిఆర్ ఫార్ములాతోనే బిజెపి ప్రచారం

ఎదుటి పక్షాన్ని బలవగా తిట్టడంలో సక్సెస్ అయిన నేతలు
తెలంగాణ సెంటిమెంట్‌కు చోటులేకుండా చేయడంలో సఫలం
టిఆర్ఎస్,ఎంఐఎంల బంధాన్ని బలంగా చాటిన కమలనాథులు
గ్రేటర్ ఎన్నికల ఫలితాలతో తెలంగాణలో పాతుకుపోయేలా వ్యూహం

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికల్లో ప్రచారం తీరు చూస్తే బిజెపి అమీతుమీకి సిద్ధం అయినట్లుగా కనిపించింది. హైదరాబాద్ నగర పాలక ఎన్నికల్లో పాగా వేయడం లక్ష్యంగా సిఎం కెసిఆర్‌ను, టిఆర్ఎస్‌ను, ఎంఐఎంలను కడిగి పారేసింది. ఎంతగా అంటే గతంలో ఎప్పుడూ ఇలా జరగేలదు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ ఇలాంటి జిమ్మిక్కులు అన్నీ వాడారు. ఎదుటి పార్టీలను తిట్టిన తిట్టు తిట్టకుండా మాట్లాడేవారు. ప్రజలు కూడా బాగా ఎంజాయ్ చేశారు. ఉద్యమం కోసం కాబట్టి కెసిఆర్ మాటలను బాగా స్వాగతించారు. కసిగా తిట్టాలని కోరుకున్నారు. ఇప్పుడు అదే తరహా దాడికి బిజెపి పాల్పడిందనే చెప్పాలి. ప్రత్యేక తెలంగాణ పేరిట కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో భావోద్వేగాలు రగిల్చినట్లుగానే టీఆర్ఎస్ -మజ్లిస్ మధ్య ఉన్న సయోధ్యను ఆసరాగా చేసుకుని హిందువులలో భావోద్వేగాలు రెచ్చ గొట్టడం కోసం బీజేపీ తీవ్రంగా ప్రయత్నించింది. తెలంగాణలో అనూహ్య రీతిలో బీజేపీ అధికార పార్టీని సవాల్ చేసే స్థాయికి ఎదిగింది.నిజానికి గ్రేటర్ ఎన్నికల్లో ఏ పార్టీ గెలిచినా, నగర ప్రజల జీవితాల్లో వచ్చే మౌలిక మార్పు ఏమీ ఉండదు. పేద ప్రజల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై ఆశలు రేపిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఆరేళ్ల దాటినా ఆ కలను నెరవేర్చలేకపోవడం ఆయనకు వ్యతిరేకతను తీసుకుని వస్తే...బిజెపి విమర్వలకు ప్రాతిపదిక ఏర్పడింది. నగర పేదలను ఎవరిని కదిలించినా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల గురించే మాట్లాడుతు న్నారు. ఎన్నికల్లో గెలిచే పార్టీకి ఇదే అతి పెద్ద సవాల్ కానుంది. నిజానికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు, బల్దియాకు సంబంధం లేదు. గ్రేటర్ ఆదాయంతో ఇళ్ల నిర్మించి ఇవ్వడం అసాధ్యం. గత ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర సమితి నాయకులు పేదలకు డబుల్ ఇళ్ల హామీని ఇచ్చారు. ఇప్పుడు అదే వారికి శాపంగా మారింది. తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి, నేటి వరకు ముఖ్యమంత్రి కేసీఆర్ మాటల దాడికి ప్రత్యర్థి రాజకీయ పార్టీలు ఆత్మరక్షణలో పడిపోయేవి. అలాగే హామీలను గూడా అదే తరహాలో గుప్పించారు. అందులో డబుల్ ఇళ్లు ప్రధానమైనవిగా చెప్పు కోవాలి. ఈ తరహాలోనే ఇప్పుడు మొదటిసారిగా ప్రతిపక్షాల నుంచి, ముఖ్యంగా బీజేపీ నాయకులు వచ్చిన విమర్శల దాడితో కేసీఆర్,టిఆర్ఎస్ నేతలు ఆత్మరక్షణలో పడిపోతున్నట్టు కనిపిస్తోంది. నిజానికి గ్రేటర్ ఎన్నికల్లో పీఠం దక్కించుకోవడం బీజేపీ కంటే ముఖ్యమంత్రి కేసీఆర్‌కే ఎక్కువ అవసరం. గత ఎన్నికల్లో కేవలం 4 డివిజన్లను మాత్రమే గెలుచుకున్న బీజేపీ, ఇప్పుడు మేయర్

నేటినిజం
సోమవారం 30-11-2020

టర్‌లో ప్రజాపక్షం ఎవరివైపు ?

మొత్తానికి గ్రేటర్ ఎన్నికల ప్రచారం ముగిసింది. హోరాహోరీ ప్రచారంలో హామీల వరదల్లో ప్రజలు తడిసి ముద్దయ్యారు. జోరుగా మద్యం, డబ్బు పంపిణీ జరుగుతోందని ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో ప్రజలు తమ అసవసరాలు, నగర సమస్యలపై స్పందిస్తారా లేదా అన్నది తెలియదు. ప్రచారంలో నేతలు వరదల్లా హామీలు గుప్పించారు. వరదనివారణకు ప్రణాళికలు మాత్రం ప్రకటించలేదు. గతంలో హైదరాబాద్‌లో మురికినీరు అన్నది లేకుండా చేస్తామని చెప్పిన సిఎం కెసిఆర్... వరదముప్పు లేకుండా నగరాన్ని తయారు చేస్తామని మరోమారు హామీ ఇచ్చారు. మొన్నటి వరదల్లో సగం నగరం మునిగిపోతే అనేకులు నిరాశ్రయు లయ్యారు. దీంతో ఈ సమస్య ప్రచరాంలో ప్రధానంగా మారింది. ఇకపోతే మంగళవారం జరిగే ఎన్నికల్లో ప్రజలు ఎవరిని ఆదరిస్తారో.. ఎవరిని తిరస్కరించారో నాలుగో తేదీన జరిగే కౌంటింగ్‌లో తేలనుంది. ప్రచారం హోరాహోరీగా సాగిన క్రమంలో ఏయే అంశాలను ప్రజలు పరిగణనలోకి తీసుకున్నారన్నది కూడా ఫలితాలను బట్టి తెలుస్తుంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రచారహోరు సాగింది. అభివృద్ధి, శాంతి భద్రతలు, నగర ప్రశాంతత, మతవిద్వేషాలు వంటి అంశాలను బాగా ప్రచారం చేశారు. అధికారపార్టీకి ఎఐఎంతో ఉన్న దోస్తీని బిజెపి ప్రధానంగా ప్రచారం చేసి తాము అత్యధికులుగా ఉన్న హిందువులకు మద్దతుగా నిలిస్తే తప్పేంటని ప్రశ్నించారు. అధికార టిఆర్ఎస్ పార్టీ ప్రధానంగా అభివృద్ధిని కేంద్రంగా చేసుకుని ప్రచారం చేసింది. శనివారం సిఎం కెసిఆర్ ఎల్బీ స్టేడియం నుంచి అభివృద్ధికి ఓటేయాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ తనదైన రీతిలో హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఆగం కావద్దని, టిఆర్ఎస్‌కు ఓటేయకుంటే అభివృద్ధి ఆగిపోతుందని, రియల్ ఎస్టేట్ పడిపోతుందని కూడా హెచ్చరికలు చేశారు. శాంతిభద్రతలు దెబ్బతింటాయని కూడా హెచ్చరించారు.

ఇకపోతే ప్రచారహోరు చూస్తే ఈ ఎన్నికలు గ్రేటర్ ఎన్నికలకేనా అన్న అనుమారం కలిగింది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు గ్రేటర్ హైదరాబాద్ నగరపాలక సంస్థకా? లేక రాష్ట్ర అసెంబ్లీకా అన్న రీతిలో ప్రచారం సాగించాయి. ఈ ఎన్నికల తరవాత టిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోతుందని కూడా బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఎన్నికలు హైదరాబాద్ నగరపాలక సంస్థకేనా అన్న సందేహం కలిగింది. అంతేగాకుండా అలవికాని హామీలు గుప్పించారు. వివిధ రాజకీయ పార్టీలు విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికలు, చేసిన ప్రకటనలు చూస్తే ఈ అనుమానం మరింత బలపడింది. ప్రధానంగా బిజెపికి చెందిన అగ్రనాయకులంతా వచ్చి ప్రచారం చేశారు. యోగి ఆదిత్యనాథ్, ప్రకాశ్ జవదేకర్, సంబిత్ పాత్ర, స్మృతి ఇరానీ. చివరి రోజు ఆదివారం అమిత్‌షా కూడా ప్రచారం నిర్వహించారు. అంతేగాకుండా ఆకాశమే హద్దుగా రాజకీయ పార్టీలు హామీలు గుప్పించారు. ప్రధానంగా చెప్పలంటే వీరు కెసిఆర్ సర్కార్‌పై యుద్ధం ప్రకటించారు. వీరి విమర్శలకు కెటిఆర్, కెసిఆర్‌లు కూడా ధీటుగానే స్పందించారు. హైదరాబాద్‌ను వరదలకు ఆస్కారం లేని నగరంగా తయారు చేస్తానని సిఎం కెసిఆర్ కూడా ప్రకటించారు. ఏటా పదివేల కోట్లు కేటాయిస్తామన్నారు. ఇకపోతే ప్రచారంలో నగరపాలక సంస్థ ఆదాయమెంత అన్న విషయాన్ని మరచిన నేతలు తాము ఇస్తున్న హామీల అమలుకు ఎంత కావాలన్నది మరచిపోయారు. స్వర్గాన్ని నగరంలో దింపుతామన్న రీతిలో ప్రచారం చేశారు. అది చేస్తాం, ఇది చేస్తాం.. అన్నీ ఫ్రీ అంటూ ప్రకటనలు చేసారు. మంచినీళ్లు ఫ్రీ అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటిస్తే, వరదల్లో నష్టపోయిన వారికి ప్రస్తుత ప్రభుత్వం 10 వేల వంతున ఇస్తుండగా, తాము 25 వేలు ఇస్తామని బీజేపీ ప్రకటించింది. మీరు 25 వేలు ఇస్తారా, మేం గెలిస్తే 50 వేల వంతున ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసింది. నిజానికి వరద బాధితులను ఆదుకోవడానికి

రాష్ట్ర ప్రభుత్వం నుంచి 500 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసినా అవి అసలు వరదబాధితులకు చేరనేలేదు. బీజేపీ లేదా కాంగ్రెసుకు మేయర్ పీఠం దక్కితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేసీఆర్ ఒక్క పైసా కూడా ఇవ్వరు. దీంతో నగరం కోసం ఇచ్చిన హామీల అమలుకు రాజకీయ పార్టీలు అంటే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఎలా ముందుకు వెళతాయన్నది కూడా అనుమానమే. నిజానికి రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న హామీలలో ఉచిత మంచినీటి హామీ మినహా మిగతా హామీలేవీ ప్రజల చెవికి ఎక్కడం లేదు. వరద సాయం కింద 25 వేలు, 50 వేలు అన్న వేలంపాటను ప్రజలు సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఎన్నికల ప్రచారం మొత్తం టిఆర్ఎస్,బీజేపీ మధ్య కేంద్రీకృతం కావడంతో మతంతో ముడిపడిన రాజకీయ సవాళ్లకే పరిమితమయ్యింది. అగ్నిలో ఆజ్యం పోసినట్లుగా మజ్లిస్ పార్టీ నాయకులు చేసిన ప్రకటనలు మంట పుట్టించాయి. పాతబస్తీలో కరెంట్ బిల్లులు, నీటి బిల్లులు వసూలు చేసే దమ్ము రాష్ట్రప్రభుత్వానికి ఉందా అని మజ్లిస్ పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్యే సవాల్ చేయడం ... పాతబస్తీలో రాష్ట్రప్రభుత్వానికి చోటు లేదనీ, మజ్లిస్ పార్టీనే అక్కడ రాజ్యం చేస్తుందని బీజేపీ నాయకులు ఎప్పటి నుంచో విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు బీజేపీ విమర్శలకు బలం చేకూరేలా మజ్లిస్ ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్టీఆర్, పీవీ సమాధులను కూల్చాలంటూ వ్యాఖ్యానించిన మజ్లిస్ ముఖ్యనేత అక్బరుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించి వేడి పుట్టించారు. ఆయన వ్యాఖ్యకు స్పందిస్తూ దారుస్సలాంను కూలుస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అంతే ఘాటుగా ప్రకటించారు. హైదరాబాద్‌లో ప్రశాంతత కావాలా? మత విద్వేషాలు కావాలా? తేల్చుకోండని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ పదే పదే గ్రేటర్ పౌరులను కోరుతుండగా, వారికి మిత్రపక్షంగా మజ్లిస్ నాయకులు మాత్రం సంయమనం కోల్పోయి కావాలనే ఓట్లకోసం మాట్లాడారు. దీంతో ప్రజల్లో భావోద్వేగాలను మరింతగా రెచ్చగొట్టి తమ వైపునకు తిప్పుకోవడానికి బీజేపీ ప్రయత్నించింది. మొత్తంగా సమస్యలు వరదల్లో కొట్టుకుపోయాయి. ప్రజలు ప్రచారాల్లో నిజాలను ఏ మేరకు గుర్తుంచుకుంటారు...ఎవరిక ఓటేస్తారన్నది చూడాలి.

దిగివస్తున్న బంగారం ధరలు

మరోమారు తగ్గిన ధరలతో 50వేలకు దిగువన రేట్లు

ముంబై,నవంబర్29(ఆర్ఎన్ఎ): బంగారం వెండి ధరలు దిగి వస్తున్నాయి. పెళ్లిళ్ల సీజన్ అయినా కొనుగోళ్లకు అంతగా ప్రాముఖ్యం ఇవ్వడం లేదు. ధరల కారణంగా ప్రజల్లో మార్పు రావడంతో అమ్మకాలు తగ్గాయి. ఈ వారంలో బంగారం, వెండి ధరలు తగ్గాయి. గోల్డ్ ప్రైస్ రూ.48,000 దిగువకు వచ్చాయి. ఆగస్ట్ 7వ తేదీ నాటి ఆల్ టైమ్ గరిష్టం రూ.56,200తో పోలిస్తే రూ.8,200కు పైగా తక్కువ పలికింది. శుక్రవారం దేశీయ ఫ్యూచర్ మార్కెట్ మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసిఎక్స్)లో గోల్డ్ ఫ్యూచర్స్ రూ.411 తగ్గింది. గత రెండు మూడు వారాలుగా పసిడి ధరలు వేగంగా క్షీణిస్తున్నాయి. ఆగస్ట్ 7న ఆల్ టైమ్ గరిష్టం తర్వాత కొద్ది రోజుల్లోనే రూ.52వేలకు పడిపోయింది. దాదాపు మూడు నెలల పాటు పసిడి రూ.49,500 నుండి రూ.52,000 మధ్య కదలాడింది. ఇటీవల వ్యాక్సీన్ అనుకూల ప్రకటనల నేపథ్యంలో మరోసారి పతనమయ్యాయి. ఆల్ టైమ్ గరిష్టంతో రూ.8,000కు పైగా తగ్గిన పసిడి ధర ఇటీవలి రూ.52,000తో చూసినా రూ.4,000 తగ్గింది. ఈ నెలలోనే ఈ తగ్గుదల నమోదయింది. ఎంసిఎక్స్‌లో 10 గ్రాముల డిసెంబర్ గోల్డ్ ఫ్యూచర్స్ రూ.411.00 అంటే 0.85శాతం క్షీణించి రూ.48,106 వద్ద ముగిసింది. రూ.48,508.00 వద్ద ప్రారంభమై, రూ.48,647.00 వద్ద గరిష్టాన్ని, రూ.47,800.00 వద్ద కనిష్టాన్ని తాకింది. వెండి ధరలు చాలా రోజుల తర్వాత రూ.58,000 దిగువకు వచ్చాయి. ఆ తర్వాత పెరుగుదలతో ముగిసింది. కిలో డిసెంబర్ సిల్వర్ ఫ్యూచర్ రూ.773.00 అంటే -1.29శాతం తగ్గి రూ.59,100 వద్ద ముగిసింది. రూ.59,507.00 వద్ద ప్రారంభమై, రూ.59,950.00 వద్ద గరిష్టాన్ని, రూ.57,877.00 వద్ద కనిష్టాన్ని తాకింది. ఓ సమయంలో వెయ్యికి పైగా తగ్గింది. మార్చి ఫ్యూచర్స్ రూ.1,290.00అంటే -2.09శాతం క్షీణించి రూ.60,333 వద్ద ముగిసింది. రూ.61,299.00 వద్ద ప్రారంభమై, రూ.61,493.00 వద్ద గరిష్టాన్ని, రూ.59,337.00 వద్ద కనిష్టాన్ని తాకింది. ఓ సమయంలో రూ.1500కు పైగా తగ్గింది.

రైతులకు డిసెంబరు నెలాఖరు నాటికి నష్టపరిహారం

-వెల్లడించిన మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి

ఒంగోలు,నవంబర్29(ఆర్ఎన్ఎ): తుపాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులకు డిసెంబరు నెలాఖరు నాటికి నష్టపరిహారం అందిస్తామని మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. గతంలో పంట నష్టపోయిన రైతులకి సంవత్సరాలు గడిచినా నష్టపరిహారం అందలేదని విమర్శించారు. పంట నష్టపోయిన రైతుల్ని ఆదుకునేందుకు డిసెంబరు 15లోపు నివేదిక సిద్ధం చేయాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పంటలు దెబ్బతిన్న రైతులకు సీఎం జగన్ నష్టపరిహారం అందిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి బాలినేని

శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఇదిలావుంటే నివర్ తుపాను ప్రభావంతో జిల్లాలో ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లింది. లింగసముద్రం మండలం ఉప్పుటేరు వరదల్లో దాదాపు 90 గొర్రెలు కొట్టుకుపోయాయి. వర్షానికి మరో 60 గొర్రెలు మృతి చెందాయి. దీంతో సుమారు రూ.15 లక్షలు నష్టం సంభవించినట్లు తెలుస్తోంది.

బుధవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు జిల్లాకు అపార నష్టాన్ని మిగిల్చింది. ప్రత్యేకించి రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారు. 1,06,026 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఆ ప్రకారం సగటున హెక్టారుకు రూ.30వేల వంతున చూసినా రూ.300కోట్లపైనే రైతులు నష్టపోయారు. తీరప్రాంత గ్రామాల్లో మత్స్యకారుల వలలు, పడవలు దెబ్బతిన్నాయి. మరోవైపు అన్నిప్రాంతాల్లోనూ వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

నివర్ తుఫాన్‌పై సకాలంలో స్పందించిన సిఎం జగన్: రోజా

తిరుపతి,నవంబర్29(ఆర్ఎన్ఎ): నివర్ తుఫాన్ విపత్తుపై సీఎం జగన్ సకాలంలో స్పందించారని వైసీపీ మహిళా ఎమ్మెల్యే రోజా అన్నారు. పెను ప్రమాదం నుంచి ఏపీ ప్రజలు బయటపడ్డారని తెలిపారు. మరో రెండు తుఫాన్‌లు పొంచి ఉన్నాయని చెప్పారు. చంద్రబాబు ఎప్పుడూ ప్రచారాలకు ముందుంటారని విమర్శించారు. వీలైనంత త్వరగా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు.వరద సాయం కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తామని రోజా వ్యాఖ్యానించారు.

కాశ్మీర్‌లో చొరబాట్లకు పాక్ ఉగ్రవాదుల యత్నాలు

శ్రీనగర్,నవంబర్29(ఆర్ఎన్ఎ): దేశ పశ్చిమ సరిహద్దుల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఉగ్రవాదం ఆ ప్రాంతంలో ప్రమాదకరంగా మారిందని, అనేక ప్రయత్నాలు చేస్తున్న ఉగ్రవాదం తగ్గడంలేదని ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవాణెళి తెలిపారు. జమ్మూకశ్మీర్‌లోకి చొరబడేందుకు ఉగ్రవాదులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజాస్వామ్య పక్రియను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. శీతాకాలం ప్రవేశించడంతో.. సరిహద్దుల వద్ద చొరబాటు సంఘటనలు పెరిగినట్లు ఆయన చెప్పారు. మంచు తీవ్రత పెరగకముందే ఉగ్రవాదులు చొరబడేందుకు ప్రయత్నిస్తారన్నారు. అంతర్జాతీయ సరిహద్దు వెంట ఉన్న టన్నెళ్ల నుంచి ఉగ్రవాదులు భారత భూభాగంలోకి వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని నరవాణెళి తెలిపారు.

వైసీపీ స్వార్థ ప్రయోజనాల కోసమే రాజధాని మార్పు

అమరావతి, పోలవరంపై పోరాటం చేయలేని టిడిపి
హైదరాబాద్ ఎన్నికల్లో బిజెపికి ఓటేయాలి
బిజెపితో పొత్తు పెట్టుకుంటే ప్రకాశ్ రాజ్‌కు ఎందుకు
జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్

విజయవాడ,నవంబర్28(ఆర్ఎన్ఎ): వైసీపీ, టీడీపీ పార్టీలపై జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అమరావతి, పోలవరంపై పోరాటం చేయలేని దుస్థితిలో టీడీపీ ఉందని విమర్శించారు. వైసీపీ నేతలు స్వార్థ ప్రయోజనాల కోసమే రాజధాని మార్పు అన్నారని వ్యాఖ్యానించారు. బీజేపీ కేంద్ర నాయకులతో తమ అధినేత పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారని... ప్రజలు, రాష్ట్ర అభివృద్ధిలో తమ నాయకుడి చిత్తశుద్ధి ఏమిటో అందరికీ అర్థమైందని తెలిపారు. పోలవరం నిర్మాణం, అమరావతి రాజధాని అంశాల పైనే పవన్ చర్చించారని స్పష్టం చేశారు. పోలవరం విషయంలో కూడా రాజకీయంగా వాడుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు. సీఎం జగన్ రెడ్డి నోరు విప్పాలని.. పోలవరం ఎత్తు పై ప్రభుత్వం నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మంత్రులతో రోజుకొక ప్రకటన చేస్తే రైతుల్లో గందరగోళం నెలకొందన్నారు. పోలవరంపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే... సీఎం స్పందించాలన్నారు. రాష్ట్రం లో ప్రాంతాలు, ప్రజల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు ఆపాలని హితవు పలికారు. బీజేపీ, జనసేనలు అమరావతి విషయంలో స్పష్టంగా ఉన్నాయన్నారు. రాజధాని అమరావతేనని, పోలవరం నిర్మాణంపై బీజేపీ పెద్దల నుంచి పవన్ హామీ తీసుకున్నారని తెలిపారు. బుగ్గన ఢిల్లీ వెళ్లి ఏం సాధించారో ఎందుకు చెప్పలేక పోయారని ప్రశ్నించారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి కన్నబాబు పొలాలను ఎందుకు పరిశీలించడం లేదని ఆయన నిలదీశారు. విజయవాడలో కూర్చుని ప్రెస్‌మీట్లకే పరిమితం అవుతున్నారని వ్యాఖ్యానించారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి రైతుల కడగండ్లు తెలుసుకోవాలని సూచించారు. ఏపీలో ఎక్కడా అభివృద్ధి జరగకూడదని కేసిఆర్ భావిస్తున్నారని పోతిన విమర్శించారు. మహానగరంలో మాయగాడు కేసీఆర్.. అనేది తెలుసు కోవాలన్నారు. ఆయన అహంకారానికి బుద్ధి చెప్పేలా కేసీఆర్‌కు ఎవరూ ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఉన్న ఏపీ ప్రజలంతా బీజేపీకే ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర ప్రయోజనాలకు అడ్డుపడుతున్న కేసీఆర్‌కు వ్యతిరేకంగా జగన్మోహన్ రెడ్డి కూడా ప్రచారం చేయాలన్నారు. జగన్ పాలనలో ఏపీలో అభివృద్ధి అనేది లేకుండా పోయిందని తీవ్రస్థాయిలో ఆయన ధ్వజమెత్తారు. ప్రజలకు అమలు చేసే పథకాలు ఎటువంటి ఉపయోగం లేదని...తమరు ఇచ్చే పదివేలతో వాళ్ల తలరాత మారదన్నారు. అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయాయని... ట్రాఫిక్ ఆంక్షలు పెట్టి ఇష్టం వచ్చిన విధంగ్గా ÷న్‌లు వేస్తున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మూడింతలు ధరలు పెరిగాయన్నారు. ధరలను నియంత్రణ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకాష్ రాజ్.. పవన్ కళ్యాణ్, జనసేన పై చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామన్నారు. బీజేపీతో జనసేన పొత్తు పెట్టుకుంటే.. తమకు ఉలుకెందుకని ప్రశ్నించారు. కొండారెడ్డి ప్లలెను దత్తత తీసుకుని ఎంత వరకు అభివృద్ధి చేశారో ప్రకాష్ రాజ్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో తమరు ఫాం హౌస్ నిర్మించుకున్నారని.. అక్కడి అటవీ భూములను కూడా తమరు కలుపుకున్నారా అని నిలదీశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కూడా దీనిపై విచారణ చేసి వాస్తవాలు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. తమ వ్యాపారం కోసం కేసీఆర్ పొగుడుకోండని.. కానీ పవన్‌ను విమర్శిస్తే ఊరుకోమని... నోరు అదుపులో పెట్టుకోక పోతే.. తమ సినిమాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. తమకు దమ్ముంటే టీఆర్ఎస్, ఎం.ఐ.ఎం పొత్తులపై స్పందించాలని పోతిన మహేష్ సవాల్ విసిరారు.

ప్రధాని మోడీ పర్యటన పరోక్ష ప్రచారమే

పర్యటనలో సిఎం కెసిఆర్‌ను ఎందుకు భాగస్వామ్యం చేయలేదు
బిజెపి రాజకీయాలు దౌర్భాగ్యం అన్న సిపిఐ కార్యార్థి నారాయణ

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రధాని మోడీ హైదరాబాద్‌కు రావడం పరోక్షంగా ప్రచారంలో పాల్గొన్నట్లేనని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ అన్నారు. ఇంతకంటే దౌర్భాగ్యంమరోటి ఉండదన్నారు. ఇప్పటికే కేంద్రం నుంచి 15 మంది మంత్రులు వచ్చి ఒక కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం విడ్డూరం అయితే.. ప్రధానమంత్రి స్థాయి ఉన్న వ్యక్తి జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారంలో పరోక్షంగా పాల్గొనడం దౌర్భాగ్యం అని నారాయణ అన్నారు. ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటనపై నారాయణ స్పందిస్తూ.. బీజేపీ సంకుచిత వైఖరిని ఖండించారు. ప్రధాని మోడీ హైదరాబాద్ పర్యటన శవాల మీద పేలాలు ఏరుకునే రీతిలో ఉందన్నారు. సాక్షాత్తు దేశ ప్రధాని కొవిడ్‌ను అడ్డం పెట్టుకొని భారత్ బయోటెక్ భుజాల మీద కూర్చొని ప్రతిపక్షాలపై తుపాకి పేలుస్తున్నార న్నారు. భారత్ బయోటెక్‌లో వ్యాక్సిన్ తయారీ పరిశీలన సాకుగా హైదరాబాద్‌కు రావడం అంటే పూర్తిగా ఎన్నికల ఎత్తుగడే అన్నారు. నిజంగా మోడీ కరోనా వ్యాక్సిన్ గురించి సందర్శనకే అయితే రాష్ట్ర ముఖ్యమంత్రిని కూడా తన పర్యటనలో భాగస్వామిని చేయాలన్నారు. కానీ సీఎంతో కలసి పర్యటన చేస్తే కొంత ప్రభావం కేసీఆర్‌కు పోతుందనే ఉద్దేశ్యంతోనే పక్కన పెట్టారన్నారు. ఇది మొత్తం జీహెచ్ఎంసీ ఎన్నికల ఓట్ల కోసం జరిగిన తంతు అన్నారు. ఇది అధికార దుర్వినియోగమే అవుతుంది తప్ప మరొకటి కాదన్నారు.

అభివృద్ధికి అండగా నిలవాలి : మంత్రి కేటీఆర్

హైదరాబాద్,నవంబర్ 29: అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి నగర పౌరులు అండగా నిలవాలని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ పాత, కొత్త సంస్కృతుల కలబోత. అన్ని భాషలు, సంస్కృతుల ప్రజలు ఇక్కడ నివసిస్తున్నారు. విశ్వనగరం దిశగా అభివృద్ధి అడుగులు పడుతున్నాయి. హైదరాబాద్‌లో కార్యక్రమంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్ రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. గ్రేటర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హోటల్ హరిత ప్లాజాలో కల్చర్ లాంగ్వేజ్ ఇండియా కనెక్షన్స్ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ 95 శాతం మంచినీటి సమస్యను తీర్చినట్లు తెలిపారు. గండిపేట రిజర్వాయర్ కంటె రెట్టింపు స్థాయిలో కేశవాపూర్ రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కేశవాపూర్ రిజర్వాయర్ పూర్తిచేసి నగరంలో రోజు మంచినీటి సరఫరా చేస్తామన్నారు. గతంలో మత ఘర్షణల వల్ల హైదరాబాద్‌లో కర్ఫ్యూలు విధించేవారు. ఆరేళ్లుగా సీఎం కేసీఆర్ పాలనలో హైదరాబాద్ ప్రశాంతంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో అగ్గి రాజేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. విధ్వంసం క్షణాల్లో పని.. నిర్మించడం చాలా కష్టం అన్నారు. ఎన్నికల కోసం కొందరు మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. హైదరాబాద్‌కు కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఏం చేసిందో చెప్పాలన్నారు. హైదరాబాద్‌కు ఏం చేసిందో చెప్పమంటే దేశ భక్తి గురించి మాట్లాడుతారన్నారు.కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేస్తోంది. ఫిట్ ఇండియా, స్కిల్ ఇండియా అంటూ ఆఖరికి బేజో ఇండియా అంటున్నారన్నారు. ప్రధాని ప్రకటించిన కరోనా ప్యాకేజీ రూ. 20 లక్షల కోట్లలో ఏ ఒక్కరికీ రూపాయి కూడా ఎవరికి రాలేదన్నారు. హైదరాబాద్‌కు ఏం చేశారో చెప్పమంటే బీజేపీ దగ్గర విషయం లేదు. విషయం లేదు కాబట్టే విద్వేషాలు సృష్టించేందుకు శ్రమిస్తున్నరన్నారు. విద్యావంతులు ఓటు వేయరని ప్రచారం దాన్ని తప్పు అని నిరూపిస్తూ మీరే కాకుండా, మీ కుటుంబ సభ్యులు, మీ చుట్టుప్రక్కల వాళ్లను పోలింగ్‌కు తీసుకురావాలన్నారు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. భిన్న సంస్కృతుల నగరం ఇది. పూలబొకే వంటి హైదరాబాద్‌లో యూనిటీ టవర్‌ను నిర్మిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

రైతు సంఘాలతో చర్చకు రెడీ: కేంద్ర వ్యవసాయ మంత్రి

హైదరాబాద్, నవంబర్ 29: రైతుల సమస్యలను పరిష్కరించేందుకు.. రైతు సంఘాలతో చర్చలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు. డిసెంబర్ మూడవ తేదీన చర్చలకు రైతు సంఘాలను ఆహ్వానించినట్లు మంత్రి తెలిపారు. కొత్త వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ పంజాబ్ రైతులు.. ఢిల్లీలో ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే తాము నిర్వహించబోయే సమావేశాలకు రైతులు హాజరు అవుతారని మంత్రి తోమర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రైతుల పేరుతో పార్టీలు రాజకీయం చేయడం మానుకోవాలని మంత్రి చెప్పారు. రైతుల సమస్యలను రాజకీయం చేస్తున్నట్లు హర్యానా సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ ఆరోపించారు. పంజాబ్ రైతులు ఆందోళన చేపడుతున్నారని, హర్యానా రైతులు ఆ నిరసనకు దూరంగా ఉన్నారన్నారు. ఎంతో సంయమనం పాటించిన హర్యానా రైతులు, పోలీసులకు ఆయన థ్యాంక్స్ చెప్పారు. ఆందోళనలకు పంజాబ్ సీఎం ఆజ్యం పోస్తున్నారని ఖట్టర్ ఆరోపించారు.

పెద్దపులి సంచారం అవాస్తవం

రంగారెడ్డి,నవంబర్ 29: : జిల్లాలోని శంషాబాద్ ప్రాంతంలో పెద్ద పులి సంచారం అంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం అని అటవీ శాఖ తెలిపింది. శంషాబాద్ ఇందిరమ్మ కాలనీలో పులి కనిపించిందని గత రాత్రి నుంచి కొంత మంది సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. అక్కడికి వెళ్లి పరిసరాలను గమనించటంతో పాటు, స్థానికులతో మాట్లాడిన అటవీ శాఖ అధికారులు తప్పుడు సమాచారం అని తేల్చారు.

శంషాబాద్ పరిసర ప్రాంతాలకు పులి వచ్చే అవకాశమే లేదని, అవాస్తవ ప్రచారాలతో స్థానికులు భయాందోళనలు చెందే అవకాశం ఉందని అటవీ శాఖ తెలిపింది. వన్యమృగాల సంచారంపై ఏదైనా సమాచారం ఉంటే ముందుగా అటవీ శాఖ అధికారులతో ధృవీకరించుకోవాలని సూచించారు.

కేంద్రం ఒత్తిళ్లకు భయపడం : సంజయ్ రౌత్

ముంబై, నవంబర్ 29: కేంద్రం ప్రభుత్వ ఒత్తిళ్లకు శివసేన భయపడదని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రంపై రాజకీయ ఒత్తిళ్లకు పాల్పడుతోంది. వీటిని ఎలా ఎదుర్కోవాలో మహారాష్ట్ర ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉంది. కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోంది. వీటిని అడ్డుపెట్టుకొని వ్యూహాత్మకంగా రాజకీయ ఒత్తిళ్లకు పాల్పడుతోంది. కేంద్ర దర్యాప్తు సంస్థల కదలికలను మహారాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తోంది. వాటికి మేం బయపడం.

మహారాష్ట్ర, పశ్చిమబెంగాళ్ రాష్ట్రాలపై కేంద్రం రాజకీయ ఒత్తిళ్లకు పాల్పడుతోంది' అని రౌత్ ఆరోపించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన నాటి బ్రిటిషర్లతో పోల్చారు. ప్రజలను అణచివేసేందుకు నాడు బ్రిటిషర్లు అవలంబించిన వ్యూహాలను కేంద్రం అనుసరిస్తోందని ఆక్షేపించారు. అంతకుముందు ఆయన తన ట్విట్టర్ ఖాతాల

నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసుల దర్యాప్తులను పూర్తిచేయాలి

-కరీంనగర్ జిల్లా జడ్జి ప్రియదర్శిని

కరీంనగర్, నవంబర్ 29: పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోపు దర్యాప్తులను పూర్తిచేయాలని కరీంనగర్ జిల్లా జడ్జి ప్రియదర్శిని అన్నారు. చార్జీషీట్లు దాఖలు చేసిన కేసుల్లో సిసి నెంబర్లు తీసుకోవడంలో ఏవైనా కారణాలతోజాప్యం జరిగినట్లయితే తన దృష్టికి తీసుకరావాలని కోరారు.

కరీంనగర్ జిల్లా జడ్జి ప్రియదర్శిని శనివారంనాడు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలకు చెందిన పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ అధికారులతో కో-ఆర్డినేషన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా జడ్జితోపాటుగా జిల్లా ఫస్ట్ అడిషనల్ జడ్జి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి ప్రియదర్శిని మాట్లాడుతూ న్యాయస్థానాల ద్వారా ఉన్న ఇబ్బందులను తనదృష్టికి తీసుకవచ్చినట్లయితే కారణాలను పరిశీలించి పరిష్కరిస్తానన్నారు. వారెంట్లను త్వరితగతిన అమలు చేయాలని తెలిపారు. రాబోవు లోక్‌అదాలత్‌లో ఎక్కువకేసులను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని, సంబంధిత అధికారులు ఈ కార్యక్రమంలో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ నుండి కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి, అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్, ఏసిపిలు పి అశోక్, జె విజయసారధి, సిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా రెవెన్యూశాఖ తరపున జిల్లా కలెక్టర్ కె శశాంక తదితరులు హాజరయ్యారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

సాంకేతిక కారణలతో పరిహారం అందించడంలో జాప్యం జరిగింది

రామగుడు మండలానికి చెందిన యువతికి పరిహారం అందించడం కొన్నిసాంకేతిక కారణాలతో ఆలస్యం జరిగిందని పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి తెలిపారు. సాంకేతిక కారణాలు తొలగిపోయిన తర్వాత సదరు బాధితురాలికి సహాయం అందుతుందని పేర్కొన్నారు.

ప్రధాని పర్యటపై ఉలుకెందుకు?

టిఆర్ఎస్ నేతలపై గరికపాటి ఫైర్.

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనపై ఆరోపణలు చేస్తున్న టీఆర్ఎస్ నేతలకు బీజేపీ సీనియర్ నేత గరికపాటి మోహన్‌రావు గట్టిగా సమాధ్యానం ఇచ్చారు. బీజేపీ నాయకులు టీఆర్ఎస్ పార్టీ పర్మిషన్ తీసుకుని హైదరాబాద్ రావాలా? అని ప్రశ్నించారు. గ్రేటర్ మేయర్ పీఠాన్ని బీజేపీ గెలవబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సర్వేలన్నీ బీజేపీకే అనుకూలంగా వస్తున్నాయన్నారు. గ్రేటర్ ఫలితం తర్వాత తెలంగాణపై బీజేపీ జాతీయ నాయకుల దృష్టి మరింత పెరుగుతుందని , వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం ఖాయమని గరికపాటి మోహన్‌రావు చెప్పారు. ఆరేండ్లలో కేసీఆర్ చేసిన అవినీతితో తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని గరికపాటి తెలిపారు. బీజేపీ గ్రేటర్ ఎన్నికల మేనిఫెస్టో ముందు టీఆర్ఎస్ ప్రణాళిక తేలిపోయిందని కామెంట్ చేశారు. ఎంఐఎంకు ధీటైన జవాబు చెప్పగలిగేది బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. పీవీ, ఎన్టీఆర్ ఘాట్‌లపై చేయి వేస్తే ఏమవుతుందో ఎంఐఎంకు అర్థం కావట్లేదని గరికపాటి మోహన్‌రావు హెచ్చరించారు. వరద నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సమగ్రలు నివేదికలు పంపలేదని విమర్శించారు.

రాష్ట్రాన్ని దివాళా తీయించిన టిఆర్ఎస్

-ప్రచారంలో మండిపడ్డ రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): రాష్ట్రాన్ని టీఆర్ఎస్ పార్టీ దివాళా తీయించిందని కాంగ్రెస్ ఎంపీ రేవంత్ రెడ్డి విమర్శించారు. ఉప్పల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జీహెచ్ఎంసీ ఎన్నికల ర్యాలీలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇరవై ఏళ్ల పాటు శ్రమించి హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిందన్నారు. 'అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్డు, హైటెక్ సిటీ, మెట్రో రైలు, పీవీ నరసింహా రావు బ్రిడ్జిని కట్టించింది కాంగ్రెస్సే. కృష్ణా-గోదావరి నదీ జలాలను హైదరాబాద్‌కు కాంగ్రెస్ పార్టీనే తరలించింది. ఐటీ, ఫార్మా కంపెనీలను కాంగ్రెస్సే రప్పించింది. ఉప్పల్ స్టేడియాన్ని కట్టించింది కూడా కాంగ్రెస్ పార్టీనే. ఇలాంటి అభివృద్ధి చెందిన ధనిక రాష్ట్రాన్ని టీఆర్ఎస్ దివాళా తీయించింది. మత విద్వేషాలతో రెచ్చగొడుతున్న టీఆర్ఎస్-బీజేపీని ప్రజలు ఓడించాలి' అని రేవంత్ పేర్కొన్నారు. హిందూ-ముస్లింల మధ్య బీజేపీ తగాదాలు పెడుతోందని కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. గ్రేటర్ ఎన్నికల ప్రచారంలో బీజేపీ, టీఆర్ఎస్, ఎంఐఎంపై రేవంత్ మండిపడ్డారు. ప్రధాని పర్యటనలో ప్రోటోకాల్ పాటించలేదని ఆక్షేపించారు. స్థానిక ఎంపీనైనా తనకు ఆహ్వానం లేకపోవడం ప్రోటోకాల్ ఉల్లంఘనేని వ్యాఖ్యానించారు. ప్రధాని పర్యటన వ్యక్తిగతం కాదని.. బీజేపీ సొంత కార్యక్రమం అంతకంటే కాదని విమర్శించారు. ప్రధాని పర్యటనకు తనను ఆహ్వానించకపోవడంపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. లోక్‌సభ సమావేశాల్లో తన నిరసన తెలియజేస్తానన్నారు.

టిఆర్ఎస్‌ను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం- ఎర్రబెల్లి

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): నగరంలో అభివృద్ధి కేవలం టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మీర్‌పేట హౌసింగ్‌బోర్డు కాలనీ డివిజన్‌లో అన్ని ప్రాంతాల్లో టీఆర్ఎస్ అభ్యర్థికి అనుకూలంగా ఆయన ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి టీఆర్ఎస్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా ఎన్ఎస్ఎల్, నోముల, సాగర్ అపార్ట్‌మెంట్‌ల అసోసియేషన్‌లు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో టీఆర్ఎస్‌కే ఓటు వేసి గెలిపిస్తామని తీర్మానం చేశారు. హౌసింగ్‌బోర్డు కాలనీ ఫేజ్-1 గ్రౌండ్‌లో మున్సిపల్ కార్మికులను టీఆర్ఎస్‌కే ఓటు వేయాలని కోరారు. ఈసందదర్భంగా రాజీవ్ నగర్‌లోని క్రిస్ట్ గాస్పెల్‌లో బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేశారు. మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తామని క్రైస్తవ పాస్టర్లు హామీ ఇచ్చారు.

అవనిగడ్డలో ప్రముఖ వైద్యుడి హత్య

విజయవాడ,నవంబర్29(ఆర్ఎన్ఎ): కృష్ణాజిల్లా అవనిగడ్డలో ప్రముఖ వైద్యులు డా.కోట శ్రీహరిరావు హత్యకు గురయ్యారు. ఆయన స్వగృహంలో బెడ్ రూమ్‌లో రక్తపు మడుగులో ఆయన ఉన్న మృతదేహం పడివుంది. అత్యంత తెలివిగా సీసీటీవీ కెమెరాలలో సైతం కనిపించకుండా కెమెరాలను పైకి తిప్పినట్టు గుర్తించారు. కుటుంబ సభ్యులు ఎవరు ఇంట్లో లేని సమయంలో జరగడంతో అనుమానిత హత్య అనే కోణంలో విచారిస్తున్నారు పోలీసులు. హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు పరిశీలించారు. సంఘటనా ప్రాంతానికి చేరుకున్న క్లూస్ టీం సిబ్బంది కీలక వివరాలు సేకరించింది. 4 బృందాలతో ఈ హత్య కేసు దర్యాప్తు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన అన్నారు. సమీప బంధువులను, కుటుంబ సభ్యులను, ఆస్పత్రి సిబ్బందిని , స్థానికులను, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది విచారిస్తున్నారు.

విద్వేషాలు సృష్టిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పండి

సంగారెడ్డి,నవంబర్29(ఆర్ఎన్ఎ): హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేవాళ్లు కావాలో..బాంబులు వేసి కూలగొట్టేవాళ్లు కావాలో నిర్ణయించుకోవాలని ఓటర్లకు మంత్రి హరీష్ రావు సూచించారు. జీజేపీ మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతోందని విమర్శించారు.

పటాన్‌చెరు డివిజన్‌లో టీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించి పంపించిన టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మెట్టు కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సంఘం సభ్యులను కోరారు. సర్జికల్ స్ట్రైక్స్ అభివృద్ధి మీద, నిరుద్యోగం మీద, పేదరికం మీద చేయాలన్నారు. మతం పేరుతో బీజేపీ ప్రజల మధ్య విభజన రాజకీయాలకు తెర తీసిందని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సర్జికల్ స్ట్రైక్స్‌కి సంబంధం ఉందా అని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోంటే..టీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చి కాపాడుతోందన్నారు. భారతీయ జనతా పార్టీ చరిత్ర ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రశాంత వాతవరణం ఉన్నప్పుడే పెట్టుబడులు పుష్కలం గా వస్తాయన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే చెత్తులెత్తేసిందని మంత్రి పేర్కొన్నారు. అంతర్గతంగా బీజేపీ పార్టీ అభ్యర్థులకు మద్దతు ప్రకటిస్తోందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వం బలపడాలంటే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ శాసన సభ్యుడు చింతా ప్రభాకర్, టీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ హారిక విజయ్‌కుమార్, మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న బిజెపి

మీర్‌పేట ప్రచారంలో మంత్రి ఎర్రబెల్లి ఆరోపణ

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): బీజేపీ దేశాల మధ్య, ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి యుద్ధానికి ప్రేరేపించి, తమ స్వలాభం కోసం ప్రజలను మోసం చేస్తోందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భాగంగా మీర్‌పేట హౌసింగ్ బోర్డ్ కాలనీ డివిజన్‌లోని మంగాపురం ఎన్టీఆర్ నగర్, నరసింహ నగర్ కాలనీల్లో మంత్రి ఎర్రబెల్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా మత ఘర్షణలు,అల్లర్లు సృష్టించి ఓట్లను పొందే ఆలోచనలో బీజేపీ ఉందన్నారు. సీఎం కేసీఆర్ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరం చేస్తుంటే బీజేపీ వాళ్లు మాత్రం మత ఘర్షణలతో నగరంలో చిచ్చు పెట్టాలని చూస్తోందన్నారు. టీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే డివిజన్‌ని దత్తత తీసుకొని కడిగిన ముత్యంలా చేస్తానన్నారు.

హైదరాబాద్ మీర్‌పేట డివిజన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

మతమార్పిడుల వ్యతిరేక బిల్లుకు ఆమోదం

బిల్లుపై సంతకం చేసిన గవర్నర్ ఆనందీబెన్

లక్నో,నవంబర్29(ఆర్ఎన్ఎ): బలవంతపు మత మార్పిడులను నిరోధించేందుకు యూపిలో యోగి ఆదిత్యనాథ్ సర్కారు తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆనందిబెన్ పటేల్ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె తన నిర్ణయాన్ని వెల్లడించినట్లు ప్రభుత్వాధికారి ఒకరు మీడియాకు తెలిపారు. కాగా దేశ వ్యాప్తంగా లవ్ జిహాద్ గురించి చర్చ నడుస్తున్న తరుణంలో పలు బీజేపీ పాలిత రాష్ట్రాలు దీనికి వ్యతిరేకంగా చట్టం రూపొందిస్తామని ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యూపీ ప్రభుత్వం ఉత్తర ప్రదేశ్ చట్టవిరుద్ధ మత మార్పిడి నిషేధ ఆర్డినెన్స్- 2020ను తీసుకువచ్చింది. దీని ప్రకారం.. బలవంతంగా, కేవలం వివాహం కోసమే మతాన్ని మార్పించడం వంటి అంశాలను నేరంగా పరిగణిస్తారు. అంతేగాకుండా ఈ తరహా కేసుల్లో బెయిలు కూడా మంజూరు చేయకుండా కఠిన చర్యలు తీసుకునే వెసలుబాటు ఉంటుంది. అదే విధంగా నేరం రుజువైతే కనిష్టంగా ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ. 15 వేల నుంచి రూ. 25 వేల మేర జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఇష్టప్రకారమే మతం మార్చుకోవాలని ఎవరైనా భావిస్తే రెండు నెలల ముందుగానే సంబంధిత అధికారిని సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. కాగా యోగి సర్కారు నిర్ణయంపై మిశ్రమ స్పందన వస్తోంది. ఇక మేజ్లంల్ల÷న ఇద్దరు వ్యక్తులు తమకు నచ్చినవారితో జీవితాన్ని పంచుకునే హక్కు ఉంటుందని.. ఇందులో మూడో వ్యక్తి జోక్యం తగదంటూ అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చిన కొన్ని గంటల్లోనే ఈ ఆర్డినెన్స్ వెలువడటం గమనార్హం.

అసెంబ్లీలో యోగి సర్కార్‌ను నిలదీస్తాం: అఖిలేశ్ యాదవ్

దురుద్దేశ పూర్వక మతమార్పిడులను నిరోధించేందుకేనంటూ యూపీ ప్రభుత్వం తెచ్చిన కొత్త ఆర్డినెన్సుకు శనివారం నాడు గవర్నర్ ఆమోదముద్ర వేశారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష సమాజ్ వాదీ నేత అఖిలేశ్ యాదవ్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. అసెంబ్లీలో ఈ ఆర్డినెన్స్‌ను వ్యతిరేకిస్తామని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా.. ఈ విషయమై ప్రభుత్వానికి పలు చురకలు అంటించారు. 'దీనికి బదులు..వ్యవసాయోత్పత్తుల సేకరణ కోసం, యువత ఉద్యోగాల కోసం ఆర్డినెన్స్ ఎందుకు తేరు' అని ఆయన ప్రశ్నించారు. ఈ వారంలో మొదట్లో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మోసపూరిత మత మార్పిడులు నిరోధించేందుకు కొత్త ఆర్డినెన్స్ ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. యూపీ గవర్నర్ శనివారం నాడు ఆమోదం తెలపడంతో ఈ కొత్త ఆర్డినెన్స్ అమల్లోకి వచ్చింది. అయితే రైతులను బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. కొత్తగా తెచ్చిన కేంద్ర వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో పంజాబ్ రైతులు ధర్నా చేపడుతున్న విషయం తెలిసిందే. ఆ ఆందోళనను ఉద్దేశిస్తూ అఖిలేశ్ యాదవ్ మాట్లాడారు. రైతుల్ని ఇంత హీనంగా గతంలో ఏ పార్టీ కూడా చూడలేదని, కేవలం బీజేపీ మాత్రమే ఇలా వ్యవహరిస్తోందని ఆయన అన్నారు. రైతుల రుణాలను మాఫీ చేస్తామని, వారి ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన పాలకులే ఇప్పుడు రైతుల్ని పీడిస్తున్నారని అఖిలేశ్ ఆరోపించారు.

రాజకీయాల్లో నిర్ణయాలు మారుతుంటాయి

బిజెపికి పవన్ మద్దతుపై మీకేంటి అభ్యంతరం

ప్రకాశ్ రాజ్‌కు కౌంటర్ ఇచ్చిన నాగబాబు

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల పోరు సినీ నటుల మధ్య మాటల యుద్ధానికి తెర తీసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి పవన్ కల్యాణ్ మద్దతు ఇవ్వడాన్ని సీనియర్ నటుడు ప్రకాష్ రాజ్ తప్పుబట్టారు. 'పవన్ కల్యాణ్ ఓ ఊసరవెల్లి' అని విమర్శించారు. ప్రకాష్ రాజ్ వ్యాఖ్యలపై మెగా బ్రదర్ నాగబాబు ఘాటుగా స్పందించారు. ట్విటర్ ద్వారాకౌంటర్ ఇచ్చారు.

'రాజకీయల్లో నిర్ణయాలు అనేకసార్లు మారుతుంటాయి. ఆ నిర్ణయాల వెనుక ఉద్దేశ్యాలు లాంగ్ టర్మ్‌లో ప్రజలకు, పార్టీకి ఉపయోగపడే విధంగా ఉంటాయి. మా నాయకుడు పవన్ కల్యాణ్ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలపడం వెనుక విస్తృత ప్రయోజనాలు ఉన్నాయని నా నమ్మకం. పవన్ కల్యాణ్ ఎవరికి ద్రోహం చేశాడని ప్రతి పనికిమాలినవాడు విమర్శిస్తున్నాడు. ప్రకాష్ రాజ్.. నీ డొల్లతనం ఏంటో బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి డిబేట్‌లోనే అర్థం అయ్యింది. సుబ్రహ్మణ్య స్వామి నిన్ను తొక్కి నారతీస్తుంటే మాట్లాడలేక తడబడటం నాకు ఇంకా గుర్తుంది. బీజేపీ తీసుకునే నిర్ణయాలు నీకు నచ్చకపోతే విమర్శించు తప్పులేదు. అలాగే బీజేపీ గాని, మరే పార్టీ గాని మంచి చేస్తే హర్షించగలగాలి. విమర్శించడం తప్ప మంచి చేస్తే మెచ్చుకోలేని నీ కుసంస్కారం గురించి ఏం చెప్పగలం. ఒకటి మాత్రం చెప్పగలను. ఈ దేశానికి బీజేపీ, ఏపీకి జనసేన పార్టీతోనే అభివృద్ధి సాధ్యం. నీలాంటి కుహనా మేధావులు ఎన్ని వాగినా బీజేపీ, జనసేన కూటమి శక్తిని ఆపలేరు. నిర్మాతలని డబ్బు కోసం ఎన్ని రకాలుగా హింస పెట్టావో, డేట్స్ ఇచ్చి రద్దు చేసి ఎంత హింసకు గురిచేశావో అన్నీ గుర్తున్నాయి. ముందు నువ్వు మంచి మనిషిగా మారు. ఆ తర్వాత మాట్లాడు. డైరెక్టర్స్‌ని కాకా పట్టి నిర్మాతలను కాల్చుకు తినే నీకు ఇంత కంటే మంచిగా మాట్లాడడం ఏమి తెలుసు. బీజేపీ నేతల్ని నువ్వు ఎన్ని మాటల అన్నా వాళ్లు నిన్ను ఏమీ అనడం లేదంటే ఆ పార్టీ ప్రజాస్వామ్యానికి ఇచ్చే విలువ ఏంటో అర్థం చేసుకో. మీడియా అడిగింది కదాని ఒళ్లు పొంగి నీ పనికి మాలిన రాజకీయ డొల్లతనాన్ని బయట వేసుకోకు' అంటూ నాగబాబు ఘాటుగా సమాధానం ఇచ్చారు.

ప్రధాని పర్యటన సమాచారం ఇవ్వలేదు

-లోక్‌సభలో లేవనెత్తుతానన్న రేవంత్

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటనపై తనకెలాంటి సమాచారం లేదని మల్కాజ్‌గిరి ఎంపీ రేవంత్ రెడ్డి అన్నారు. స్థానిక ఎంపీ అయిన తనకు ఆహ్వానం, సమాచారం లేకపోవడం శోచనీయమన్నారు. ఇది ప్రధాని వ్యక్తిగత పర్యటన కాదని.. బీజేపీ సొంత కార్యక్రమం అంతకంటే కాదని... అలాంటప్పుడు స్థానిక ఎంపీకి సమాచారం ఇవ్వక పోవడమేంటని ప్రశ్నించారు. ఇలా చేయడం ఒక ప్రజాప్రతినిధిని అవమానించడమేనని మండిపడ్డారు. ఈ విషయాన్ని లోక్‌సభ స్పీకర్ దృష్టికి తీసుకెళ్తానని.. లోక్‌సభ సమావేశాల్లోనూ లేవనెత్తుతానని రేవంత్ రెడ్డి తెలిపారు.

ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటనకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కూడా ఆహ్వానం లేకపోవడం గమనార్హం. ప్రధాని పర్యటనపై పీఎంవో కార్యాలయం కొత్త నిబంధనలు జారీ చేసింది. ప్రధానికి స్వాగతం పలికేందుకు కేవలం ఐదుగురు అధికారులకు మాత్రమే అనుమతినిచ్చింది. ఇందులో హకీంపేట్ ఎయిర్ ఆఫీస్ చీఫ్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్,మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి,హైదరాబాద్ డీజీపీ మహేందర్ రెడ్డి,సైబరాబాద్ సీపీ సజ్జనార్ ఉన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ స్వాగతం పలికేందుకు రావాల్సిన అవసరం లేదని ప్రధాని వ్యక్తిగత సహాయకుడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌కు సమాచారం ఇచ్చారు. ఈ ప్రత్యేక సమాచారంతో రాష్ట్ర ప్రభుత్వం అవాక్కయింది.

సంప్రాదాయాలకు,ప్రోటోకాల్‌కు తిలోదకాలిస్తూ రాష్ట్ర సీఎంను ప్రధాని పర్యటనకు ఆహ్వానించకపోవడాన్ని తెలంగాణ ప్రభుత్వం తప్పు పడుతోంది. ఇది తెలంగాణ ప్రజలను అవమానించడమేనని విమర్శిస్తోంది.

ఇక కరోనా వ్యాక్సిన్ టూర్‌లో భాగంగా ప్రధాని మోదీ హైదరాబాద్‌లో అడుగుపెట్టారు. హకీంపేట్ విమానాశ్రయంలో దిగిన ఆయనకు హకీంపేట్ ఎయిర్ ఆసిఫ్ చీఫ్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్,మేడ్చల్ జిల్లా కలెక్టర్ శ్వేతా మహంతి,హైదరాబాద్ డీజీపీ మహేందర్ రెడ్డి,సైబరాబాద్ సీపీ సజ్జనార్ స్వాగతం పలికారు. అనంతరం అక్కడినుంచి ఆయన నేరుగా జీనోమ్ వ్యాలీలోని భారత్ బయోటెక్‌ను సందర్శించారు. అక్కడ అభివృద్ధి చేస్తున్న కోవ్యాక్సిన్ వివరాలను సైంటిస్టులను అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ టూర్ అనంతరం పుణెళికి బయలుదేరారు.

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో జగన్ ఏరియల్ సర్వే

అధికారులతో వరద నష్టాలపై సమీక్ష

చనిపోయిన కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

తిరుపతి,నవంబర్29(ఆర్ఎన్ఎ): వరద నష్టంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సమీక్షా సమావేశం ముగిసింది. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం స్థానిక అధికారులతో పంటనష్టంపై సుదీర్ఘంగా చర్చించారు. సమీక్ష అనంతరం సీఎం మాట్లాడుతూ.. పంటనష్టాన్ని సమగ్రంగా పరిశీలించామని, ప్రతిఒక్క వరద బాధితుడిని మానవతాధృక్పథంతో చూడాలని అన్నారు. తుపాను ప్రభావంతో చిత్తూరు జిల్లాలో ఆరుగురు, కడప జిల్లాలో ఇద్దరు మృతిచెందారని వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాను వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతిఒక్కరికి రూ.500 చొప్పున తక్షణ సాయం ప్రకటించాలన్నారు. పంట నష్టంపై తక్షణం అంచనాలు వేసి నివేదిక అందించాలని అధికారులను కోరారు. దెబ్బతిన్న ప్రాజెక్టుల వద్ద యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు. కాగా నివర్ తుపాన్ తీవ్ర ప్రభావం చూపిన చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల్లో సీఎం జగన్ శనివారం ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం తుపాను ప్రభావిత జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో తిరుపతి ఎయిర్‌పోర్ట్‌లో భేటీ అయ్యారు. నష్టపోయిన రైతులను అదుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. శనివారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గన్నవరం విమానాశ్రయం నుంచి నేరుగా చిత్తూరు జిల్లాకు వచ్చారు. అక్కడ నుంచి తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నష్టాన్ని ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం రేణిగుంట విమానాశ్రయంలో వైఎస్సార్, చిత్తూరు, నెల్లూరు జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వరద ప్రభావంపై సమీక్ష చేపట్టారు. తుపాను ప్రభావంతో శుక్రవారం కూడా రాష్ట్రంలో పలు జిల్లాలు వర్షంతో తడిసి ముద్దయ్యాయి. నివర్ తుపాన్ ఏరియల్ సర్వే అనంతరం సీఎం వైఎస్ జగన్ కడప, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో తిరుపతి ఎయిర్‌పోర్ట్‌లో భేటీ అయ్యారు. తుఫాన్ ప్రభావం వల్ల జరిగిన నష్టాలపై చర్చించారు. వివిధ శాఖల అధికారులు నివేదికలతో సహా సమావేశానికి హాజరు అయ్యారు. ఈ భేటీలో వరద నష్టాలను ప్రజాప్రతినిధులు సీఎం జగన్ దృష్టికి తేనున్నారు.

అర్ధరాత్రి కారు బీభత్సం..పోలీసుల రాకతో వ్యక్తి పరార్

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): నగరంలోని జూబ్లీహిల్స్‌లో అర్ధరాత్రి ఓ కారు బీభత్సం సృష్టించింది. నీరూస్ చౌరస్తాలో హైస్పీడ్‌లో వచ్చిన ఆడి కారు ముందు కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముందు కారులో ఉన్న కుటుంబసభ్యులకు గాయాలయ్యాయి. పోలీసుల చెక్ పాయింట్ దగ్గర ఈ ఘటన చోటు చేసుకుంది. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులతో ఆడి కారులోని వ్యక్తి వాగ్వాదానికి దిగాడు. టీఆర్ఎస్ లీడర్ బంధువునంటూ పోలీసులతో ఘర్షణకు పాల్పడ్డాడు. అతడిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళుతుండగా కానిస్టేబుల్‌ను తోసి అక్కడి నుంచి వేగంగా పరారయ్యాడు. కారు నడిపిన వ్యక్తి మద్యం మత్తులో ఉన్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రేమ జంట ఉరేసుకుని ఆత్మహత్య

నిజామాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): నిజామబాద్ జిల్లాలోని ఆర్మూర్ మండలం పెర్కిట్‌లో విషాద సంఘటన చోటుచేసుకుంది. పెర్కిట్ శివారులో ఓ ప్రేమజంట ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతులను వేల్పూర్ మండలం కుకునూర్‌కు చెందిన రోహిత్, అవంతికగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు

టీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు సమ న్యాయం

హైదరాబాద్, నవంబర్ 29: టీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. భాగ్యనగరానికి పూర్తిస్థాయిలో పతిష్టవంతమైన భద్రత కల్పించింది ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు. జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనస్థలిపురంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఖమ్మ సంఘం ఆత్మీయ సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..2014 కు ముందు తరువాత ఆకతాయిల ఆగడాలపై నగర ప్రజలు ఆత్మావలోకనం చేసుకోవాలని ఆయన కోరారు. యావత్ భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా షీ టీంలు ఏర్పాటు చేసి పోకిరీలకు చెక్ పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. నగర వ్యాప్తంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది కూడా టీఆర్ఎస్ పాలనలోనే అన్నది విస్మరించకూడదన్నారు. హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు టీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

వేడెక్కిన బిజెపి గ్రేటర్ ఎన్నికల ప్రచారం

ఎమ్మెల్యేల తిరుగుబాటు తప్పదు..కెసిఆర్ జైలుకు వెళ్ళడం ఖాయం

పలుప్రాంతాల్లో ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలు

ఎన్నికల తరవాత కెసిఆర్ ప్రభుత్వం కుప్పకూలుతుంది

హైదరాబాద్,నవంబర్29(ఆర్ఎన్ఎ): ఎన్నికల వేళ ప్రచారం మరింత వేడెక్కింది. అన్ని పార్టీల నేతలు మాటల తూటాలు పేల్చుతున్నారు. ముందు నుంచీ దూకుడు మీదున్న తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ తాజాగా మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తారని బాంబు పేల్చారు. తెలంగాణలో మధ్యంతర ఎన్నికలు వచ్చే అవకాశముందని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. జీహెచ్ఎమ్‌సీ ఎన్నికల తర్వాత అవినీతితో కూరుకుపోయిన టిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోతుందని.. కేసీఆర్ జైలుకి పోవడం పక్కా అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్రేటర్ ఎన్నికల తరవాత టిఆర్ఎస్ ప్రభుత్వం కుప్పకూలిపోతుందని, మధ్యంతర ఎన్నికలు వస్తాయని అన్నారు. నగరంలో వనివారం యాన పలు డివిజన్లలో పార్టీ ర్యాలీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను చావుకైనా భయపడనని.. టీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టే కేసులకు ఎందుకు భయపడుతానని సంజయ్ అన్నారు. తనపై తప్పుడు కేసులు పెట్టారని, అలాంటి కేసులు ఎన్ని పెట్టినా భయపడేది లేదని, వెనక్కిపోనని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాంనగర్‌లో రోడ్ షోలో పాల్గొన్న ఆయన.. త్వరలో కేసీఆర్ అవినీతి ప్రభుత్వం పడిపోతుందని.. బీజేపీ అధికారంలోకి వస్తుందని అన్నారు. టీఆర్ఎస్ వాళ్లు పెట్టే మీటింగులకు ఎవరూ రావట్లేదని, ప్రజలకి డబ్బులిచ్చి బహిరంగ సభలకి వేర్వేరు జిల్లాల నుండి రప్పిస్తున్నారని, ఒక్కో డివిజన్ కి 5 కోట్ల రూపాయలు పంచాలని చూస్తున్నారన్నారు. ఆదివారం.. హైదరాబాద్‌కి అమిత్ షా వస్తుండడంతో టిఆర్ఎస్ వాళ్ళకి భయం పట్టుకుందని అన్నారు. వాళ్ళు ఇచ్చే పైసలు తీసుకొని.. బీజేపీకి ఓటు వేయాలని సంజయ్ అన్నారు. ఇకపోతే తెలంగాణ క్యాబినెట్లో మంత్రులంతా దద్దమ్మలేనని ఘాటైన విమర్శలు చేశారు. లక్ష ఉద్యోగాలివ్వలేదు కానీ? హైదరాబాద్‌లో లక్ష హోర్డింగ్స్ పెట్టుకున్నారని అన్నారు. తన సంతకాన్ని ఫోర్జరీ చేసి వరద బాధితులకు రూ.10వేల వరద సాయాన్ని ఆపింది కేసీఆరేనని అన్నారు. హిందు దేవుళ్ళని కించపరిచే ఎంఐఎం పార్టీ కి సీఎం కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నాడని అన్నారు. 80 శాతం ఉన్న హిందువుల కోసం మాట్లాడితే బీజేపీని మతతత్వ పార్టీ అంటున్నారని, హిందుగాళ్లు, బొందుగాళ్లు కరీంనగర్‌లో బొంద పెట్టినమని ఈ సందర్భంగా సంజయ్ అన్నారు. కొంతమంది పోలీస్ అధికారులు టీఆర్ఎస్ ప్రభుత్వం మోచేతి నీళ్లు తాగుతున్నారని, ఈ ప్రభుత్వం శాశ్వతం కాదని సంజయ్ అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి పోలీసులు ఎందుకు వత్తాసు పలుకుతున్నారని.. సీఎం ఇచ్చిన స్క్రిప్ట్‌ను మీరెందుకు చదువుతున్నారని విమర్శించారు. భోలక్‌పూర్‌లో శనివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండి సంజయ్.. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించబోతోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత కేసీఆర్ అవినీతి ప్రభుత్వం కూలిపోతుంది. మధ్యంతర ఎన్నికలు తప్పవు. కేసీఆర్‌పై ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేస్తారు. ఆయన జైలుకు పోవటం ఖాయం. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఒక్కో డివిజన్‌కు 5 కోట్ల రూపాయలు ఇస్తున్నారు. టీఆర్ఎస్ ఇచ్చే డబ్బులు తీసుకోండి. కానీ బీజేపీకి ఓటు వేయండి. కేసీఆర్ బహిరంగ సభకు ప్రజలెవరూ వెళ్ళటం లేదు. కేసీఆర్, ఆయన కుటుంబం మంచిగా ఉంటే చాలు. ఇంకెవరూ ఆయనకు అవసరం లేదు. ప్రజల కష్టాలు పట్టవు అని బండి సంజయ్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం మొదలయినప్పటికీ నుంచి వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో ఉంటున్నారు బండి సంజయ్. జీహెచ్ఎంసీలో గెలిస్తే పాతబస్తీలో సర్జికల్ స్ట్రైక్ చేస్తామనడంతో రాష్ట్ర రాజకీయాల్లో రచ్చ నెలకొన్న విషయం తెలిసిందే. అంతేకాదు ఎన్టీఆర్ , పీవీ నరసింహారావు ఘాట్‌లను కూల్చాలన్న ఓవైసీ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఒకవేళ అలా జరిగితే దారుస్సలాంను కూడా కూల్చుతామని హెచ్చరించారు. తాజాగా టీఆర్ఎస్ ప్రభుత్వం కూలుతుందని వ్యాఖ్యానించడం మరోసారి చర్చనీయాంశమైంది. మరోవైపు బీజేపీ అగ్రనేత, హోం మంత్రి అమిత్ షా ఆదివారం హైదరాబాద్ ఎన్నికల ప్రచారానికి రానున్నారు. ఇక, డిసెంబర్ 1వ తేదీన గ్రేటర్ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, 4వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. అవసరమైన ప్రాంతాల్లో డిసెంబరు 3న రీపోలింగ్ చేపట్టనున్నారు. కరోనా నేపథ్యంలో బ్యాలెట్ పద్ధతిలోనే పోలింగ్ జరగనుంది.

అసెంబ్లీ సమావేశాలకు మీడియాకు నిరాకరణా?

కేవలం పక్షపాత ధోరణితోనే నిరాకరణ

సమావేశాల కవరేజీఇకి మీడియాను అనుమతించాలి

మండలి ఛైర్మన్ షరీఫ్‌కు యనమల లేఖ

అమరావతి,నవంబర్29(ఆర్ఎన్ఎ): శాసనమండలి సమావేశాలకు మీడియాను అనుమతించాలని, మీడియా ఛానల్నను అనుమతించాలని ఛైర్మన్ షరీఫ్‌కు టీడీపీ సీనియర్ నేత, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు లేఖ రాశారు. 'మండలి సమావేశాల కవరేజీకి అన్ని మీడియా ప్రతినిధులను అనుమతించక పోవడం అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకం అన్నారు. ఇది పార్లమెంటరీ వ్యవస్థకు భంగం. వైసీపీ అధికారంలోకి వచ్చాక అప్రజాస్వామిక, రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం, సంప్రదాయాలకు తిలోదకాలు ఇవ్వడం శోచనీయం అన్నారు. చట్టసభలకు ఈటీవీ, టీవీ5, ఏబీఎన్‌పై ఆంక్షలు విధించడాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ఆయా మీడియా ప్రతినిధులను, కెమెరాలను కూడా శాసనమండలి ప్రాంగణంలోకి అనుమతించడం లేదు. గ్యాలరీల్లోకి కూడా రానివ్వడం లేదు. బ్లూ మీడియాను మాత్రమే అనుమతించి మిగిలిన మీడియా సంస్థల ప్రతినిధులను అనుమతించక పోవడం అప్రజాస్వామికం అన్నారు. ఈ పోకడలు ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థలైన చట్టసభలకే విరుద్ధం. పార్లమెంటరీ వ్యవస్థకు తూట్లు పొడిచేలా వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలను గర్హిస్తున్నాం' అని యనమల అన్నారు. ప్రజాప్రతినిధులు చట్టసభల కు జవాబుదారీతనంగా ఉండాలి. చట్టసభలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలనేది మన రాజ్యాంగ పెద్దల ఆకాంక్ష. సభా ప్రసారాలను ప్రత్యక్షంగా చూసే హక్కు ప్రజలకు ఉంది. ప్రసార సంస్థలు, పార్లమెంటరీ వ్యవస్థ మధ్య బలమైన బంధం ఉంది. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాల్సిన బాధ్యత వీటిపైనే ఉంది. కొన్ని మీడియా సంస్థలు సభా ప్రాంగణంలోకే రాకూడదు, కెమెరాలు తీసుకు రాకూడదు, గ్యాలరీలోకి వెళ్లకూడదు, లాబీల్లో తిరగరాదనే ఆంక్షల విధింపు అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకం, పార్లమెంటరీ వ్యవస్థనే కించపర్చడమే అవుతుందని యనమల మండిపడ్డారు. రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఘనుడు. సీఎం సొంత మీడియా ప్రతినిధులను, తన అనుకూల సంస్థల ప్రతినిధులను, కెమెరాలనే సభలోకి అనుమతించడం ఏకస్వామ్యమే తప్ప ప్రజాస్వామ్యం కాదని లేఖలో తెలిపారు. నేటినుంచి ప్రారంభం కానున్న సభా సమావేశాల్లో దీనినే ప్రధానాంశంగా చేపడ్తాం. దీనిపై శాసనమండలిలోని ఇతర పార్టీల ప్రతినిధులను కూడా కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ఛైర్మన్ సముచిత రీతిన స్పందించి, కౌన్సిల్ ప్రాంగణంలోకి మీడియాను అనుమతించాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతున్నామన్నారు. శాసనమండలి సభ్యులకు అందుబాటులో ఉండేలా కౌన్సిల్ లో మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయాలి. నిష్పక్షపాతంగా కౌన్సిల్ ప్రసారాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. మీడియా ప్రతినిధులకు రక్షణ, పూర్తి భద్రత కల్పించాలి. మీడియాకు వ్యతిరేకంగా స్పీకర్ తీసుకున్న నిర్ణయాలు కౌన్సిల్ కు వర్తింపచేయకుండా శాసనమండలి ఛైర్మన్ సముచిత నిర్ణయం తీసుకోవాలని యనమల లేఖలో విజ్ఞప్తి చేశారు.

మంత్రి పేర్ని నానిపై దుండగుడి దాడి

తృటిలో తప్పిన ప్రమాదం

దుండుగడిని పట్టుకుని పోలీసులకు అప్పగింత

మచిలీపట్నం,నవంబర్29(ఆర్ఎన్ఎ): రవాణా, సమాచారశాఖ మంత్రి పేర్ని నానికి తృటిలో ప్రమాదం తప్పింది. మచిలీపట్నంలోని ఆయన నివాసంలో ఆదివారం ఉదయం దుండగుడు మంత్రి కాళ్లకు దండం పెడుతూ పదునైన తాపీతో దాడికి తెగబడ్డాడు. అయితే వెంటనే అప్రమత్తమైన మంత్రి అనుచరులు దాడికి పాల్పడిన వ్యక్తిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ... 'ఈ రోజు అమ్మ పెద్దకర్మ ఉండటంతో పూజాదికాలు పూర్తి చేసుకొని కార్యక్రమానికి వచ్చిన ప్రజలను పలకరిస్తున్నాను. ఇదే క్రమంలో ప్రజలతో మాట్లాడుతూ భోజనాల దగ్గరకు వెళ్తూ.. గేటు దగ్గరకు వెళ్లాను. ఆ సమయంలో ముందు నుంచి వేగంగా దూసుకొచ్చిన ఓ వ్యక్తి కాళ్ల మీద పడుతున్నట్లుగా ఇనుప వస్తువుతో నా మీద దాడికి ప్రయత్నించాడు. మొదటి ప్రయత్నంలో నాకు ఎలాంటి గాయం కాలేదు. అది బెల్ట్ బకెల్‌కి తగలడంతో నాకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. నిందితుడు మరోసారి దాడికి ప్రయత్నించగా అప్రమత్తమై చుట్టూ ఉన్నవారు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. నేను క్షేమంగానే ఉన్నాను ఏమీ జరగలేదు' అని మంత్రి తెలిపారు. మద్యం మత్తులో మంత్రి పేర్ని నానిపై దాడి చేసిన వ్యక్తిని చెమ్మన్నగిరి పేటకు చెందిన బడుగు నాగేశ్వరరావుగా గుర్తించామని సీఐ వెంకటరమణ తెలిపారు. దాడి ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నాము. ఆ సమయంలో అతను మద్యం మత్తులో ఉన్నట్లు గుర్తించాము. నాగేశ్వరరావు నేర చరిత్రపై ఆరా తీస్తున్నాము. నిందితుడిపై మంత్రి అనుచరులు ఫిర్యాదు చేశారు. అన్నికోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నాము. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తాము' అని సీఐ తెలిపారు. మరోవైపు మంత్రి పేర్ని నానిని... మంత్రి కొడాలి నాని, పార్టీ నేత తలశిల రఘురాం, ఎమ్మెల్యేలు జోగి రమేష్, వల్లభనేని వంశీ తదితరులు పరామర్శించారు.

శ్రీవారి ఆలయంలో విష్ణుకమలార్చన

కమలాలతో శ్రీవారికి పూజలు

నేడు కార్తీకపర్వ దీపోత్సవం

తిరుమల,నవంబర్29(ఆర్ఎన్ఎ): కార్తీక మాసంలో టిటిడి తలపెట్టిన విష్ణుపూజల్లో భాగంగా శనివారం తిరుమల వసంత మండపంలో విష్ణుకమలార్చన శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారిని వసంత మండపానికి వేంచేపు చేశారు. ఈ సందర్భంగా వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు మాట్లాడుతూ కమలం శ్రీమహాలక్ష్మికి ప్రతీక అని, శ్రీవారి వక్షస్థలంలో అమ్మవారు కొలువై ఉంటారని తెలిపారు. అమ్మవారికి ప్రీతిపాత్రమైన కమలాలతో వెయ్యిసార్లు అర్చించడం ఈ పూజ విశిష్టత అని తెలియజేశారు. ఈ పూజలో పాల్గొన్న వారికి దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం కలుగుతాయని వివరించారు. ముందుగా కార్తీక విష్ణుపూజా సంకల్పం చేసి ప్రార్థనా సూక్తం, విష్ణుపూజా మంత్ర పఠనం చేశారు. ఆ తరువాత శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి తిరువారాధన చేశారు. ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం, హారతి సమర్పించారు. అనంతరం క్షమా ప్రార్థన, మంగళంతో ఈ పూజ ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు, వైఖానస ఆగమ న్ లవ్ శ్ దా ం్ ంలు ఎన్ఎకె.సుందరవదనాచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో సహస్రదీపాలంకరణ సేవను టిటిడి రద్దు చేసింది. శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత దీపోత్సవం నిర్వహించనున్నారు. అందులోభాగంగా సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ, ఆనందనిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. అనంతరం వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖరపడి, రాములవారిమేడ, ద్వారపాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణమండపం, సభఅర, తాళ్లపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగనరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండివాకిలి, ధ్వజస్తంభం, బలిపీఠం, క్షేత్రపాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూలబావి, రంగనాయక మండపం, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద దీపాలను ఏర్పాటు చేస్తారు.

కెసిఆర్ లక్షకోట్ల అవినీతి

ఓవైసీకి అందులో భాగం

ఎన్నికల ప్రచారంలో అర్వింద్ ఆరోపణ

హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ అవినీతితో లక్ష కోట్లు వెనకేసుకున్నారని బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. బీజేపీ వస్తే మత కలహాలు వస్తాయని కేటీఆర్ అంటున్నారని, మరి ఖైంసా బాధితులను ఆయన పలకరించారా అని ప్రశ్నించారు. రామచంద్రాపురంలో బీజేపీ నిర్వహించిన జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచారంలో అర్వింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో వరదలు వచ్చినప్పుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నగరంలో పర్యటించారని.. ఆయన సూచనల మేరకే కేంద్రం రూ.440 కోట్లను హైదరాబాద్‌కు పంపిందన్నారు. అదే వరదల సమయంలో కేసీఆర్ హైదరాబాద్‌కు రాలేదన్నారు. కేంద్రం పంపిన డబ్బుల్లో రూ.250 కోట్లను కల్వకుంట్ల కుటుంబం కొట్టేసి.. మిగిలిన డబ్బులను టీఆర్ఎస్ కార్యకర్తలకు పంచిందన్నారు. 'టీఆర్ఎస్ అవినీతి సొమ్మును జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పంచుతోంది. కేసీఆర్ నుంచి కార్పొరేటర్ దాకా ప్రజల డబ్బులను దోచుకున్నారు. బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపిస్తే వరద సాయం కింద రూ.25 వేలు ఇప్పిస్తాం. ప్రజల సొమ్మును కేసీఆర్ కుటుంబం మింగేస్తోంది. బందిపోట్ల కంటే కేసీఆరే ఎక్కువ సంపాదిస్తున్నారు. అదే మోడీ ఏడేళ్ల పాలనలో దేశంలో ఒక్క స్కామ్ కూడా జరగలేదు. ఆయనకు మనం మద్దతుగా నిలవాలి. కుల, మతాలకు అతీతంగా మోడీకి ఓటేయాలి. బీజేపీలో అవినీతికి ఆస్కారం లేదు. కేసీఆర్ అవినీతిలో ఒవైసీకీ కమిషన్ ఉంది' అని అర్వింద్ పేర్కొన్నారు. కల్వకుంట్ల కుటుంబం లెక్కలేనంత అవినీతి చేసిందని.. తెలంగాణలో లక్ష కోట్ల అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. టీఆర్ఎస్ అవినీతి సొమ్మును జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పంచుతోందని.. కేసీఆర్ నుంచి కార్పొరేటర్ దాకా ప్రజల డబ్బులను దోచుకున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ అవినీతిలో ఓవైసీకి కమిషన్ ఉందని అర్వింద్ ఆరోపించారు.

ఆదిపురుష్ సీతగా కృతి సనోన్

ఇప్పటికే ఆదిపురుష్ రామాయణంపై భారీ అంచనాలు మొదలయ్యాయి. దీనిలో రాముడిగా ప్రభాస్ నటిస్తున్నారు. సీత ఎవర్నది ఇంతకాలం చర్చ సాగుతోంది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు ఓం రౌత్ రూపొందిస్తున్న చిత్రం 'ఆదిపురుష్'. ఆదికావ్యం 'రామాయణం' ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రాముడిగా ప్రభాస్, రావణుడిగా బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్నారు. అయితే లక్ష్మణుడు, సీత పాత్రల గురించి అధికారిక ప్రకటన వెలువడలేదు. సీత పాత్రకు పలువురు హీరోయిన్ల పేర్లను పరిశీలించిన ఓం రౌత్ చివరకు కృతి సనోన్‌ను ఖరారు చేసినట్టు సమాచారం. ఈమె గతంలో సూపర్ స్టార్ మహేష్ సరసన 'వన్: నేనొక్కడినే', నాగచైతన్య సరసన 'దోచేయ్' సినిమాల్లో నటించింది. కృతినే సీతగా ఫైనల్ చేసినట్టు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అలాగే లక్ష్మణుడి పాత్రకు బాలీవుడ్ నటుడు సన్నీ సింగ్‌ని తీసుకోబోతున్నారట. ఈ సినిమాను 3డి, 2డిలో టీ సిరీస్ సంస్థ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది.

ఆర్ఆర్ఆర్‌పై పెరుగుతున్న అంచనాలు

యంగ్ టైగర్ ఎన్టీయార్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోలుగా దర్శకధీరుడు రాజమౌళి రూపొందిస్తున్న చిత్రం 'ఆర్ఆర్ఆర్'.

ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. రామ్‌చరణ్ జన్మదినోత్సవం సందర్భంగా మార్చిలో విడుదలైన 'భీమ్ ఫర్ రామరాజు' వీడియో యూట్యూబ్‌లో దుమ్మురేపింది. ఇక, దసరా సందర్భంగా విడుదలైన 'రామరాజు ఫర్ భీమ్' కూడా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. తాజాగా ఈ వీడియో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. అక్టోబర్ 22న విడుదలైన ఈ టీజర్ ఇప్పటివరకు 2 లక్షలకు పైగా కామెంట్లను దక్కించుకుంది. ఈ స్థాయిలో కామెంట్లు దక్కించుకున్న టీజర్ టాలీవుడ్‌లో ఇప్పటివరకు లేదు. అలాగే ఈ వీడియో ఇప్పటివరకు 3 కోట్లకు పైగా వ్యూస్ దక్కించుకుంది. 11 లక్షల లైకులను తన ఖాతాలో వేసుకుంది.

సాహో సాంగ్స్ మేకింగ్ వీడియో విడుదల

'బాహుబలి' తర్వాత యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన చిత్రం 'సాహో'. అత్యంత భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రాన్ని యువ దర్శకుడు సుజిత్ రూపొందించాడు. ఫలితం సంగతెలా ఉన్నా సినిమాలోని భారీతనం ప్రేక్షకులను ఆకట్టుకుంది. పాటలను కూడా సరికొత్త లొకేషన్లలో అత్యంత భారీగా చిత్రీకరించారు.

తాజాగా ఆ పాటలకు సంబంధించిన మేకింగ్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ఆస్ట్రేలియాలోని ఇన్స్‌బ్రక్‌లో చేసిన షూటింగ్‌ను ఈ వీడియోలో చూపించారు. 'ఇన్స్‌బ్రక్‌లో షూటింగ్ ఓ అద్భుత అనుభవం. అక్కడి వాతావరణం, మంచి మనసున్న మనుషులు, అద్భుత కట్టడాలు సూపర్. మా షూటింగ్‌ను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు ఇన్స్‌బ్రక్' అని ప్రభాస్ పేర్కొన్నాడు.

టాలీవుడ్‌లో మళ్లీ షూటింగ్‌ల సందడి

కరోనా కారణంగా నిలిచిపోయిన సినిమా షూటింగ్స్ మళ్లీ షూరు అవుతున్నాయి. లాక్‌డౌన్‌తో ఎక్కడిక్కడ మూతబడ్డ కెమెరాలు క్లిక్కుమనిపించేందుకు సిద్ధమయ్యాయి. దేశ వ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య క్రమంగా తగ్గుముఖం పడుతుండటంతో చిత్ర పరిశ్రమలో సందడి నెలకొంది. కొత్త కథలు, కొత్త సినిమాల కబుర్లలతో ఇండస్ట్రీలో మునుపటి వాతావరణం కనిపిస్తోంది. లాక్‌డౌన్ సమయంలో ఇంట్లో కూర్చుని కథలు సిద్ధం చేసుకున్న దర్శకులు వాటిని పట్టాలెక్కించేందుకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇక హీరోలు సైతం కొత్త కథలపై దృష్టిసారించారు. సుదీర్ఘ విరామం అనంతరం రానున్న సినిమాలు కావడంతో ఆచితూచీ అడుగులు వేస్తున్నారు. ఇక అసలు విషయాని కొస్తే టాలీవుడ్ మెగా హీరో వరుణ్ తేజ్ సినిమాలపై మరింత దూకుడు పెంచాడు. కెరీర్‌లో ప్రారంభంలో వడివడిగా అడుగులేసిన యంగ్ హీరో.. ఫిదా, గద్దలకొండ గణేశ్, ఎఫ్2 విజయాలతో ఓ రేంజ్‌లోకి వెళ్లిపోయాడు. వరుస సినిమాల విజయంతో రెమ్యునరేషన్‌ను ఒక్కసారిగా పెంచేశాడు. స్టార్ హీరోలతో పోల్చుకుంటే తానేమీ తక్కవ కాదంటూ నిర్మాతల ముందు భారీ మొత్తాన్నే డిమాండ్ చేస్తున్నాడు. విక్టరీ వెంకటేష్, వరుణ్ తేజ్ హీరోలుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఎఫ్2 చిత్రం ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. 35 కోట్లతో దిల్ రాజు నిర్మించిన ఈ కామెడీ మూవీ దాదాపు 85 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి హిట్‌ను సొంతం చేసుకుంది. అయితే ఎఫ్2 ఇచ్చిన విజయంతో దిల్‌కుష్‌గా ఉన్న దర్శక, నిర్మాతలు ఎఫ్3 మూవీని పట్టాలెక్కించాలని నిర్ణయించారు. ఈ మేరకు దర్శకుడు అనిల్ రావిపూడి కథను కూడా సిద్ధం చేశారు. అయితే అసలు సమస్య ఇక్కడే వచ్చి పడింది. ఎఫ్3కి తనకు పారితోషికతం మరింత పెంచాలని హీరో వరుణ్ తేజ్ నిర్మాతకు ముడిపెట్టాడు. దాదాపు 12 కోట్లు వరకు ఇవ్వాలని పట్టుపట్టినట్లు టాలీవుడ్ వర్గాల సమాచారం. మరోవైపు వెంకటేష్ సైతం తనకు 13 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు చిత్ర పరిశ్రమలో టాక్ వినిపిస్తోంది. మరోవైపు వరుస హిట్స్‌తో స్టార్ దర్శకుల సరసన చేరిన అనిల్ సైతం భారీ పారితోషికం డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. అయితే భారీ బ్జడెట్‌తో ఎఫ్3ని తెరక్కించాలనుకున్న దిల్‌రాజ్‌కు ఇప్పుడు ఇద్దరు హీరోలు ఊహించని పారితోషికం డిమాండ్ చేయడం తలనొప్పిగా మారింది. దర్శకుడు ఇప్పటికే కథ సిద్ధం చేయడం. చిత్రీకరణకు కూడా ముహూర్తం ఖరారు కావడంతో ఇక చేసేదేమీ లేక వారి డిమాండ్స్‌కు నిర్మాత ఒప్పుకున్నట్లు సమాచారం.

మాస్టర్ టీజర్‌కు భారీగా లైకులు

తమిళ స్టార్ దళపతి విజయ్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. విజయ్ సినిమా అంటే బాక్సాఫీస్ బద్దలవ్వాల్సిందే. తాజాగా విజయ్ నటించిన 'మాస్టర్' సినిమాపై కూడా అంచనాలు అదే రేంజ్‌లో ఉన్నాయి. ఇప్పటికే సినిమా టీజర్ యూట్యూబ్‌లో రికార్డుల మోత మోగిస్తోంది. విడుదలైన రెండు వారాలలోపే 40 మిలియన్ల వ్యూస్ సాధించింది విజయ్ స్టామినాను మరోసారి చూపించింది. అన్ని వర్గాల ప్రేక్షకులు, విమర్శకుల నుంచి కూడా మంచి ఆదరణ లభిస్తోంది. టీజర్ విడుదలైన 16 గంటల్లోనే 1.6 మిలియన్లకు పైగా లైక్‌లతో యూట్యూబ్‌లో ఎక్కువ లైక్స్‌ను సొంతం చేసుకున్న టీజర్‌లలో ఒకటిగా అరుదైన రికార్డును సాధించింది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ ఏడాది ఏప్రిల్‌లోనే ఈ చిత్రం విడుదల కావాల్సి ఉండగా,కరోనా కారణంగా బ్రేక్ పడింది. తాజాగా 'మాస్టర్' డిజిటల్ స్ట్రీమింగ